Visakha Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96 / 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

హారిక, హాసిని
కేటరింగ్ & కుకింగ్
బ్రాహ్మణ భోజనాలు
అతి తక్కువ ధరలకే లభించును
All Function Catering (Veg) Order Taken
ప్రొప్రైయిటర్ : సంతోష్ కుమార్
Ph : 8985488221
9014911305
పెదగదిలి, సింహగిరి కోలని, విశాఖపట్నం

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 235 విశాఖపట్నం, 03 జూలై 2024 బుధవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## గంజాయి కేసుల్లో అసలైన దోషులకు శిక్ష తప్పదు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** గంజాయి కేసుల్లో అసలైన దోషులకు శిక్ష తప్పదని పూర్తిస్థాయి విచారణ జరిపి వారిపై చర్యలు తీసుకుంటామని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత హెచ్చరించారు. అమాయకులైన గిరిజనులు కేసుల్లో ఇరుక్కొని జైళ్లలో మగ్గుతున్నారని.. అసలైన దోషులు తప్పించుకొని తిరుగుతున్నారని అన్నారు. ఈ వ్యవహారంపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేసి తదుపరి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మంగళవారం విశాఖపట్టణం కేంద్ర కారాగారాన్ని ఆమె సందర్శించారు. అక్కడ పరిస్థితులను గమనించారు. గంజాయి కేసుల్లో ఇరుక్కున్న రిమాండ్ ఖైదీలతో మాట్లాడారు. ఘటనలకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ఈ క్రమంలో ముందుగా ప్రాణిహిత బ్లాక్ లో ఏర్పాటు చేసిన ఎనీ టైం క్లినిక్ (ఏటీసీ)ని ఆమె చేతుల మీదుగా ప్రారంభించారు. దీని ద్వారా ఖైదీలు ఆరోగ్య పరీక్షలకు బయటకు వెళ్లాల్సిన పరిస్థితి తప్పుతుందని, 17 రకాల సేవలు అందుబాటులోకి రానున్నాయని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. దీనితో పాటు ఖైదీల సౌకర్యార్థం జైలులో డి.అడిక్షన్ సెంటర్ను కూడా ఏర్పాటు చేస్తామని, దీనిపై న్యాయ నిపుణులతో సంప్రదిస్తామని చెప్పారు. మానసిక వైద్యుల సేవలను అందుబాటులోకి తీసుకొస్తామని పేర్కొన్నారు.

జైలు సందర్శనలో భాగంగా శ్రామిక వనంలో ఖైదీలు తయారు చేస్తున్న వివిధ వస్తులను పరిశీలించారు. ప్రింటింగ్ ప్రెస్, బుక్ బైండింగ్, చేనేత మగ్గం, శానిటైజర్, దర్జీ యూనిట్, స్టీల్ యూనిట్,పెయింటింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. అక్కడ తయారవుతున్న నోటు పుస్తకాలు, బైండింగ్ పుస్తకాలు, చేనేత వస్త్రాలు, కుర్చీలు, శానిటైజర్ కిట్లు, ఇతర వస్తువులను పరిశీలించారు. అక్కడ నైపుణ్యంతో పని చేస్తున్న ఖైదీలతో ఆమె మాట్లాడారు.

**గంజాయి కేసు ఖైదీలతో మంత్రి మాటామంతీ**

జైలు సందర్శనలో భాగంగా రాష్ట్ర హోం మంత్రి గంజాయి కేసులోని రిమాండ్ ఖైదీలతో మాట్లాడారు. ఘటనలకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అతిచిన్న వయసులో అక్కడికి వచ్చిన ఓ యువకుడిని చూసిన ఆమె ఒకింత ఆశ్చర్యానికి గురై విచారం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో కొంతమంది ఖైదీలు వారికున్న సమస్యలపై మంత్రికి మొరపెట్టుకున్నారు. సత్ప్రవర్తన కలిగిన కేటగిరిలో అవకాశం పొందినప్పటికీ ఉపశమనం కలగలేదని పలువురు మంత్రి దృష్టికి తీసుకురాగా.. దానికి గల కారణాలను అక్కడున్న అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్పందించిన ఆమె సుప్రీం కోర్టు నిబంధనల మేరకు న్యాయ నిపుణులతో చర్చించి చర్యలు తీసుకుంటామని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

పోలీసులకు అన్ని రకాల వసతులు కల్పించి... పని చేయించుకుంటాం

జైలు సందర్శనం అనంతరం బయట మీడియాతో మంత్రి వివిధ అంశాలపై మాట్లాడారు. జైలు లోపల పరిశీలించిన అంశాలను వెల్లడించారు. అమాయకులైన

(మిగతా 2లో)

## ప్రజా సమస్యలు పరిష్కరించాలి

### పాలనలో మార్పు కనిపించాలి: చంద్రబాబు



**అమరావతి:** ఇసుక, రోడ్లు, నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణపై సచివాలయంలో మంత్రులు, అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు వరుసగా సమీక్షలు నిర్వహించారు. గత ప్రభుత్వ విధానాల వల్ల ప్రజలు అనేక సమస్యల్లో ఉన్నారని, వాటి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో ఇసుక లభ్యత, నూతన ఇసుక పాలసీపై ముఖ్యమంత్రి సమీక్షించారు. పాలనలో మార్పు స్పష్టంగా కనిపించేలా.. అధికారులు వేగంగా పని చేయాలని తేల్చిచెప్పారు.

2014 నుంచి 2019 వరకు ఇసుక సరఫరాలో అమలు చేసిన పాలసీలను, ఆ తరువాత వైకాపా ప్రభుత్వం తెచ్చిన విధానాలను అధికారులు వివరించారు. 2016లో తెచ్చిన ఉచిత ఇసుక పాలసీ వల్ల వచ్చిన ఫలితాలు... తరువాత వచ్చిన వైకాపా ప్రభుత్వం పాలసీలు మార్చడం వల్ల జరిగిన నష్టాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. గత ప్రభుత్వ విధానాలతో ఇసుక కొరత, ధరల భారంతో నిర్మాణ రంగం సంక్షోభాన్ని ఎదుర్కొందని అధికారులు తెలిపారు. ఇసుక క్వారీల నిర్వహణలో పారదర్శకత లేకపోవడం, ప్రైవేటు వ్యక్తులు, ఏజెన్సీలకు ఇసుక క్వారీలను అప్పగించడంతో సరఫరా, అమ్మకాల్లో ఇబ్బందులు

(మిగతా 2లో)

## 9 నెలల క్రితం మిస్సయిన అమ్మాయిని 48 గంటల్లో పట్టుకున్నాం: డిప్యూటీ సీఎం



కాకినాడ: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆడపిల్లల భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తోందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. కాకినాడ కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్ష అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. "ఇటీవల తన కూతురు కిడ్నాప్‌నకు గురైందని ఓ మహిళ నాకు ఫిర్యాదు చేసింది. దీనిపై విచారణ చేయాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేశాం. పోలీసులు అద్భుతంగా పనిచేసి జమ్మూకశ్మీర్‌లో ఆ అమ్మాయి ఆచూకీ గుర్తించారు. 9 నెలల క్రితం మిస్సయిన అమ్మాయి కేసును 48 గంటల్లో ఛేదించారు. అక్కడి పోలీసుల సాయంతో వారిని విజయవాడ తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం. ఇవన్నీ ఎందుకు చెబుతున్నానంటే ప్రభుత్వం తలచుకుంటే ఏం చేయగలదు అని నిరూపించడానికే. గత అయిదేళ్లలో ఎంత మంది ఆడపిల్లలు అదృశ్యమైనా అప్పటి ప్రభుత్వంలో కదలిక రాలేదు. ప్రస్తుత పాలనలో జరిగిన మార్పును ప్రజలు గమనించాలి.

(మిగతా 2లో)

## ఏపీలో 12 జిల్లాలకు కొత్త కలెక్టర్లు

విశాఖజిల్లా కలెక్టర్ గా హరేంద్ర ప్రసాద్. శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ గా స్వప్నిల్ దినకర్. పార్వపురం కలెక్టర్ గా శ్యాం ప్రసాద్, అనకాపల్లి కలెక్టర్ గా విజయ, అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ గా మహేష్ కుమార్, పల్నాడు జిల్లా కలెక్టరా పి అరుణ్ బాబు, నెల్లూరుజిల్లా కలెక్టర్ గా ఓ. ఆనంద్, తిరుపతి కలెక్టర్ గా వెంకటటేశ్వర్ సలిజామల, అనమయ్య జిల్లా చామకూరి శ్రీధర్, కడప కలెక్టర్ గా శివశంకర్ తోలేటి, సత్యసాయి జిల్లా కలెక్టర్ గా టిఎస్ చేతన్, నంద్యాల జిల్లా కలెక్టర్ గా రాజకుమారి.

## రాహుల్ గాంధీ వెంటనే హిందువులకు క్షమాపణ చెప్పాలి : పురందేశ్వరి



ఇండియా కూటమి లోక్ సభా పక్ష నేత రాహుల్ గాంధీపై ఏపీ బీజేపీ చీఫ్ దగ్గుబాటి పురందేశ్వరి ధ్వజమెత్తారు. లోక్ సభలో నిన్న రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను పురందేశ్వరి తప్పుబట్టారు.

(మిగతా 2లో)

## వీధి కుక్కలకు యాంటి బర్త్ కంట్రోల్ ఆపరేషన్ లు చేపట్టాలి



నెల్లూరు నగర కార్పొరేషన్ పరిధిలోని 17వ డివిజన్ లో ఉన్న చిల్డ్రన్స్ పార్కులో ఓ పిచ్చి కుక్క స్వైర విహారం చేసింది. పిచ్చి కుక్క దాడిలో పలువురు వాకర్స్ తీవ్రంగా గాయపడ్డారు. దీనిపై ఓ దినపత్రికలో కథనం ప్రచురితమైంది. ఈ కథనం పై...రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ వెంటనే స్పందించారు. ఘటనపై నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ ను మంత్రి ఆరా తీశారు. పార్కు లోపలికి పిచ్చి కుక్క ఎలా వచ్చిందనే దానిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు..పార్కుకు దక్షిణం వైపు ఉన్న ప్రహరీగోడ గతంలో వర్షాల కారణంగా కూలిపోవడంతో అక్కడి నుంచి లోపలికి వచ్చినట్లు కమిషనర్ తెలిపారు. గోడ కూలిన చోట తాత్కాలికంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసినట్లు కమిషనర్ వివరించారు..వెంటనే పార్కు ప్రహరీగోడ నిర్మాణం చేపట్టి త్వరగా పూర్తి చేయాలని మంత్రి నారాయణ కమిషనర్ ను ఆదేశించారు..పార్కుకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆహ్లాదకర వాతావరణం కల్పించాలని మంత్రి

(మిగతా 2లో)

## శ్రీవారి ఆలయ అర్చకులతో ఈవో భేటీ

### మార్పుపై చర్చించిన అంశాలివే



తిరుమల శ్రీవారి ఆలయ ఆచార వ్యవహారాలు, వైఖానస ఆగమోపచారాలతో పాటు పలు అంశాలపై టిటిడి ఈవో దృష్టి పెట్టారు. తిరుమల ఆలయ అర్చకులు, ఆగమ పండితులతో సమీక్షించారు. టీటీడీ ఈవో జె.శ్యామలరావు. టిటిడి జేఈవోలు గౌతమి, వీరబ్రహ్మం, ఆగమ సలహాదారులు, ప్రధాన అర్చకులు, తిరుమల శ్రీవారి ఆలయ సిబ్బంది సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. తిరుమలలో వైఖానస ఆగమ శాస్త్రోక్తంగా జరుగుతున్న వివిధ ఆచారాలు, కైంకర్యాల గురించి ప్రధానార్చకులు వేణుగోపాల దీక్షితులు, కృష్ణ శేషాచల దీక్షితులు, గోవిందరాజ దీక్షితులు ఈవోకు వివరించారు. ధర్మగిరి వేద విజ్ఞాన పీఠంలోని వేద విద్యార్థులకు అపరెంటీస్‌గా అవకాశం కల్పించాలన్నారు.

భవిష్యత్తును నిర్మించుకునేలా వేద విద్యార్థులకు అవకాశం ఇవ్వాలని అర్చకులు ఈవోకు సూచించారు. గతంలో ప్రతి సోమవారం అర్జిత సేవగా నిర్వహించే విశేష సేవను కనీసం ఏడాదిలో ఒక్కసారైనా నిర్వహించాలని ఈవోను కోరారు. తిరుపతిలోని శ్రీ గోవిందరాజ స్వామి ఆలయంలో కోవిడ్ సమయంలో తగ్గించిన ప్రసాద దిట్టం ఇంకా కొనసాగుతూనే ఉందని, దీన్ని పెంచాలని ఆలయ అర్చకులు శ్రీనివాస దీక్షితులు ఈవో దృష్టికి తీసుకొచ్చారు. ఆలయ ప్రతిష్టటకు భంగం కలుగకుండా పురాతన సంప్రదాయాలు పరిరక్షించడం, ఆచారాలకు విఘాతం కలుగకుండా చూడటం తమ బాధ్యతని ఆగమ సలహాదారులు ఈవోవకు తెలిపారు. మోహనరంగాచార్యులు, సీతారామా చార్యులు, రామకృష్ణ దీక్షితులతోపాటు ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, పోటు పేష్కార్ శ్రీనివాసులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## ఎన్డీయే ఎంపీలకు ప్రధాని దిశానిర్ధేశం

### రాజ్యసభలో మోదీ ప్రసంగంపై కేంద్రమంత్రి స్పష్టత



ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ సమావేశం సమావేశం పూర్తయింది. పార్లమెంట్ లైబ్రరీ భవనంలో ఈ సమావేశం నిర్వహించారు. ప్రధాని మోదీ, అమిత్‌షా, రాజ్‌నాథ్ వంటి ప్రముఖులు ఈ సమావేశానికి హాజరయ్యారు. సమావేశానికి వచ్చిన ప్రధాని మోదీకి ఎన్డీఏ ఎంపీలు, నేతలు ఘనంగా స్వాగతం పలికారు. ఎన్డీఏ పక్షాలకు చెందిన ఎంపీలందరూ ఈ ముఖ్య సమావేశంలో పాల్గొంటున్నారు. ఒకవైపు, రాహుల్‌గాంధీ, విపక్షాల దాడి నేపథ్యంలో ఎన్డీఏ ఎంపీలకు మోదీ దిశానిర్దేశం చేశారు. ఎన్డీఏ పక్షాలను ఉద్దేశించి ప్రధాని మోదీ ఎలాంటి కర్తవ్యబోధ చేస్తారన్నది ఆసక్తిగా మారింది. ప్రభుత్వ విధానాలను చాటిచెప్పడం, ప్రతిపక్షాల దాడులను తిప్పికొట్టడం వంటి అంశాలపై ప్రధాని, ఎన్డీఏ ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. మరోవైపు ఈ సాయంత్రం నాలుగు గంటలకు లోక్‌సభలో ప్రధాని మోదీ ప్రసంగిస్తారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై జరిగిన చర్చకు ప్రధాని మోదీ జవాబు ఇచ్చారు. సాయంత్రం ప్రసంగంలో మోదీ జోష్ ఒక లెవల్లో ఉందని చెబుతున్నారు. రాహుల్‌గాంధీకి గట్టి కౌంటర్లు ఇస్తారని అంచనాలు వస్తున్నాయి.

ఇదిలా ఉంటే సమావేశం అనంతరం బయటకు వచ్చిన కేంద్ర మంత్రి రిజిజు దీనిపై స్పందించారు. ఎన్డీయే ఎంపీల సమావేశంలో దేశ సేవ ప్రథమ కర్తవ్యమని ప్రధాని మోదీ చెప్పినట్లు వెల్లడించారు. నిన్నటి సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ వ్యవహరించిన తీరు సరైనది కాదని అభిప్రాయపడ్డారు. స్పీకర్ మాటలను లెక్క చేయకుండా ఆయననే ఇబ్బందిపెట్టేలా వ్యాఖ్యలు చేశారన్నారు. అలాంటి వాతావరణం తమవైపు నుంచి ఉండకూడదని దిశానిర్దేశం

(మిగతా 2లో)

## విజయ్ మాల్యాపై నాన్- బెయిలబుల్ వారెంట్.. జారీ చేసిన ముంబయి కోర్టు



ముంబయి: పరారీలో ఉన్న వ్యాపారవేత్త విజయ్ మాల్యాపై నాన్- బెయిలబుల్ వారెంట్ జారీ అయింది. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్‌కు చెందిన రూ.180 కోట్ల రుణం ఎగవేసిన కేసులో ముంబయిలోని ప్రత్యేక కోర్టు ఈ వారెంట్ జారీ చేసింది. జూన్ 29న ప్రత్యేక సీబీఐ కోర్టు న్యాయమూర్తి నాయక్ నింబాల్కర్ ఈ వారెంట్‌ను జారీ చేశారు. పూర్తి ఉత్తర్వులు జులై 1న వెలుగులోకి వచ్చాయి.

కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ మాజీ ప్రమోటర్ అయిన మాల్యాపై 2007 నుంచి 2012 మధ్య కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ కోసం ఐఓబీ బ్యాంక్ నుంచి పొందిన రుణాలను మాల్యా ఎగవేతకు పాల్పడ్డారంటూ సీబీఐ కేసు నమోదు చేసింది. ఉద్దేశపూర్వకంగా చెల్లింపుల ఎగవేతకు పాల్పడ్డారని పేర్కొంది. దీంతో ప్రభుత్వ బ్యాంకుకు రూ.180 కోట్లకు పైగా నష్టం వాటిల్లిందని తెలిపింది. ఛార్జ్‌షీట్‌లోని వివరాలను పరిగణనలోకి తీసుకున్న సీబీఐ ప్రత్యేక కోర్టు.. విజయ్ మాల్యాను రప్పించేందుకు ఓపెన్ ఎండెడ్ నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేయడానికి ఇదే సరైన కేసుగా కోర్టు అభిప్రాయపడింది. భారత్‌లోని చట్టపరమైన చర్యల నుంచి తప్పించుకొనేందుకు మాల్యా ప్రయత్నాలు కొనసాగిస్తున్నారని పేర్కొంటూ నాన్- బెయిలబుల్ వారెంట్‌ను జారీ చేసింది.

2016లోనే భారత్ నుంచి విదేశాలకు పారిపోయిన మాల్యా.. ప్రస్తుతం లండన్‌లో నివాసం ఉంటున్నారు. పరారీలో ఉన్న ఆయన్ను తమకు అప్పగించాలని భారత్ చాలాకాలంగా కోరుతున్న విషయం తెలిసిందే.

## కుష్టు వ్యాధి నివారణపై అవగాహన

**నెల్లూరు** : జిల్లాలో కుష్టు వ్యాధిపై ఉన్న అపోహల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ ఎం. హరి నారాయణన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని శంకరన్ హాలులో కుష్టు వ్యాధి గ్రస్తులను గుర్తించే కార్యక్రమంపై జిల్లాస్థాయి సమన్వ య కమిటీ సమావేశం జరిగింది. కలెక్టర్ మాట్లా డుతూ జిల్లాలో కుష్టి వ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుందన్నారు. జిల్లాలో జులై 18 నుంచి ఆగస్టు 2 వరకు 15 రోజులు పాటు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ప్రతి ఇంటింటికి వెళ్లి సర్వే చేపట్టాలన్నారు. కుష్టి వ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించి వైద్య సౌకర్యాలు అందిం చాలన్నారు. కలెక్టర్ కుష్టి వ్యాధి నిర్మూలన కార్యక్రమాన్ని తెలియజేసే పోస్టర్లను ఆవిష్కరించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పెంచల య్య, అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఖాదర్ వలీ, జిల్లా పరిషత్ సీఈఓ కన్నమ నాయుడు, జిల్లా పంచాయతీ అధికారి సుస్మిత, జిల్లా జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిఎ. హేనా సుజన్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి సురేంద్రబాబు ఉన్నారు.

## వనాలను పెంచడమే తమ ధ్యేయం - మిషన్ గ్రీన్ ఆఫ్ భీమిలి



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** వనాలను పెంచి తద్వారా పర్యావరణ పరిరక్షణే తమ ధ్యేయం అని మిషన్ గ్రీన్ ఆఫ్ భీమిలి సభ్యులు అన్నారు.వనం కోసం మనం మన కోసం వనం అనే కార్యక్రమం లో భాగం గా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక బ్యాంక్ కోలనీ వద్ద గల సన్ స్కూల్ ఆవరణలోమంగళవారం ఎన్ సి సి విద్యార్థులచే సుమారు 25 కేజి ల విత్తన బంతులు(మట్టి ఉండలలో కలిపిన విత్తనాలు )తయారీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భం గా సంస్థ సభ్యులు మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది కొండ ప్రాంతాలలో తయారుచేసిన విత్తన బంతులను వెదజల్లుతున్నామని అన్నారు. ఈ ఏడాది కూడా విద్యార్థులచే లక్ష విత్తన బంతులను తయారు చేయించి భీమిలి తదితర ప్రాంతాలలో కొండ ప్రదేశాలలో వెదజల్లేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని వారు అన్నారు. అవసరమైతే నేవి సహకారం తో హెలికాప్టర్ ద్వారా విత్తన బంతులను జల్లేందుకు ప్రయత్నిస్తున్నామని వారు అన్నారు. కార్యక్రమం లో సభ్యులు ముమ్మిడి శెట్టి ఆదిత్య, జి వెంకటేష్, ముసునూరి సూర్య శ్రీనివాస్, సన్ స్కూల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ లో ప్రవేశాలకు ఆహ్వానం

**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** స్థానిక ప్రభుత్వ ఎస్ వి ఎల్ ఎన్ డిగ్రీ కళాశాల లో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి హెచ్ విష్ణుమూర్తి తెలిపారు. స్థానికం గా మంగళవారం విడుదల చేసిన పత్రిక ప్రకటన లో ఆయన పేర్కొంటూ తమ కళాశాల లో బి ఏ డిగ్రీలో హిస్టరీ, పొలిటికల్ సైన్స్, b కామ్ లో కంప్యూటర్ అప్లికేషన్, బిఎస్సి లో ఫిజిక్స్, జువాలజీ కోర్సులు అందుబాటులో ఉన్నాయని, ఆయా కోర్సుల్లో ప్రవేశాల నిమిత్తం మంగళవారం నుండి ఈ నెల 10 వ తేదీ వరకు విద్యార్థులు ఆన్లైన్ ద్వారా డిగ్రీ ప్రవేశాలకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన ఆ ప్రకటన లో కోరారు.

## ప్రభుత్వ వైద్య సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులు కనీసవేతనం అమలు చేయాలి :కోన లక్ష్మణ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రభుత్వ వైద్య సంస్థలైన వైద్య కళాశాలలు, భోధనాఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రులు, ప్రాంతీయ ఆసుపత్రులు, సామాజిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో పారిశుద్ధ్యం, భద్రతా, చెద పురుగుల నివారణ నిర్వహిస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికులు కనీస వేతనం అములు చేయాలనీ ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ డిమాండ్ చేశారు. కలెక్టర్ కార్యాలయంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కు డిమాండ్స్ తో కూడిన వినతిపత్రం సమర్పించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వ వైద్య సంస్థలలో పని చేస్తున్న పారిశుద్ధ్యం, భద్రతా, చెద పురుగు నివారణ సిబ్బందిపై , ఔట్ సోర్సింగ్ ఏజన్సీల అరాచకాలకు అడ్డు అదుపూ లేకుండా పోయిందన్నారు రాష్ట్రంలోని మునిసిపల్ కార్మికుల మాదిరిగానే ఈ వైద్య శాఖలోకూడా దళారీ వ్యవస్థను నిర్మూలించి, ప్రత్యేక సంస్థ ద్వారా ప్రతి నెలా రూ.26 వేలు కనీస వేతనం, అమలు చేయాలన్నారు. ప్రభుత్వాలు మారినా సంవత్సరాల తరబడి వృత్తినే నమ్ముకొని కరోనా విపత్తులోకూడా కుటుంబాన్ని వదులుకుని పేద రోగులకు సేవ చేస్తున్న బడుగు బలహీన వర్గాల కార్మికులు పై రాజకీయ వేదింపులు ఆపాలని, శానిటేషన్, సెక్యూరిటీ, పెస్ట్కంట్రోల్ కార్మికులందరకు వేతనాలు పెంచి ప్రతినెలా 7వ తేదిలోపు చెల్లించాలి .వేతనంతో కూడిన జాతీయ పండుగ సెలవులు, ఎరస్ట్ లీవులు కలిపి 25 రోజులు ఇవ్వాలి.

ప్రతి సంవత్సరం రెండు జతల యూనిఫారం కార్మికులందరులకి ఇవ్వాలి. కార్మికులకు రెస్ట్ రూమ్స్ సౌకర్యం కల్పించాలి.

పని భారానికి తగిన విధంగా కార్మికుల సంఖ్యను పెంచాలి.

శానిటేషన్, సెక్యూరిటీ, ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్, నర్సింగ్ సిబ్బందిని ఇతర పనులకు వాడు కోరాదని కోరారు కార్యక్రమం లో సంఘం నాయకులు రాజ్య లక్ష్మి, వర ప్రసాద్, సంతోష్, కిరణ్ పాల్గొన్నారు.

## వ్యవసాయంలో 'నిశ్శబ్ద విప్లవం'



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వ్యవసాయంలో నిశ్శబ్ద విప్లవం చోటు చేసుకుంది. సంప్రదాయ వ్యవసాయంలోని సంక్లిష్టతలకు ఇది స్వస్తి పలికేలా చేసింది. ఆధునిక వ్యవసాయ పద్ధతుల వైపు వెళ్లేలా చేసింది. దీంతో రైతులు అధిక దిగుబడులు సాధించారు. అధిక లాభాలను చవిచూశార. ఇదంతా 'రాశి మిత్ర' సహకారంతో సాధ్యమైంది. ఇప్పుడు రాశి మిత్రతో అడుగులు వేసేందుకు రైతులు ముందుకు వస్తున్నారు. రాశి మిత్ర అర్ధ శతాబ్దపు వారసత్వం, విశిష్ట భారతీయ వ్యవసాయ సంస్థ రాశి సీడ్స్ చొరవ.. అధిక నాణ్యత గల హైబ్రిడ్ విత్తనాలను ఉత్పత్తి చేయడంలో ప్రత్యేకత కలిగి ఉంది. రాశి మిత్ర రైతులతో విజ్ఞానాన్ని పంచుకోవడం ద్వారా వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది.

వ్యక్తిగత మార్గదర్శకత్వం ద్వారా పంట దిగుబడి, లాభదాయకతను పెంచడానికి రైతులకు నిపుణుల సలహాలు, అధునాతన వ్యవసాయ పద్ధతులు అందేలా రాశి మిత్ర సహకరిస్తుంది. రాశి మిత్ర సమిష్టి ప్రయత్నాలు సమాజాన్ని సుసంపన్నం చేయడానికి ఎంతగానో తోడ్పడ్డాయి. రాశి మిత్ర ప్రభావం మరింత స్పష్టంగా కనిపిస్తుంది. దీంతో దేశవ్యాప్తంగా పది వేల మంది రైతులు రాశి మిత్రలో నమోదు చేసుకున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగంలో సానుకూల మార్పులకు ఈ కార్యక్రమం నిదర్శనంగా నిలుస్తుంది. రైతు అశోక్ పదేళ్ల అంకితభావం, ఆచరణాత్మక జ్ఞానంతో అద్భుతమైన విజయాన్ని సాధించారు. స్థానికంగా లెజెండ్‌గా ఎదిగారు. ఇటువంటి ఎన్నో విజయగాథలు ఉన్నాయి.

ఈ సందర్భంగా రాశి సీడ్స్ కాటన్ బిజినెస్ మార్కెటింగ్ హెడ్ సత్యనారాయణరావు హెచ్‌జీ మాట్లాడుతూ అశోక్ వంటి రైతుల సానుకూల అభిప్రాయాలను గుర్తించామన్నారు. రాశి మిత్రలో నమోదు చేసుకున్న రైతుల వ్యవసాయ నైపుణ్యాన్ని పెంపొందించడమే కాకుండా పర్యావరణ వ్యవస్థను సానుకూలంగా ప్రభావితం చేస్తున్నామని తెలిపారు. ఇది ఒక మంచి కోసం రైతులు తమ అభిప్రాయాలు పంచుకోవడానికి అవకాశం కల్పిస్తుందన్నారు. అశోక్ లాంటి రైతులను అంబాసిడర్‌లుగా తీర్చిదిద్దేందుకు ఈ కార్యక్రమం ప్రాధాన్యత ఇస్తుందన్నారు.

## పంచాంగం

బుధవారం 03-07-2024
క్రోధి నామ సంవత్సరము
ఉత్తరాయణం, గ్రీష్మరుతువు
జ్యేష్ఠమాసం

| | |
|---|---|
| తిథి | : బ. ద్వాదశి ఉ. 06.56 ల త్రయోదశి |
| నక్షత్రం | : రోహిణి ఉ. 04.43 |
| వర్జ్యం | : రా. 08.40 ల 10.16 |

## జిల్లాలో విజృంభిస్తున్న విష జ్వరాలను అదుపు చేయాలి

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో విజృంభిస్తున్న విష జ్వరాలను అదుపు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు సిపిఎం జిల్లా కార్యదర్శి కే లోకనాథం లేఖ వ్రాశారు.జిల్లాలో జ్వరాలు విజృంభిస్తున్నాయి. ప్రధానంగా గొలుగొండ, నాతవరం, రోలుగుంట, రావికమతం, వి.మాడుగుల మండలాల్లో ఏజెన్సీని ఆనుకొని వున్న గ్రామాల్లో జ్వరాలు ఎక్కువగా వున్నాయి. గొలుగొండ మండలం బొడ్డేడపాడు, ఎన్.గదబపాలెం, కంఠారం, సుద్దలపాలెం, అద్దర్లోవ గ్రామాల్లోను, రోలుగుంట మండలం అర్ల పంచాయితీ లోసింగి గ్రామాల్లో జ్వరాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.గ్రామాల్లో పారిశు ద్యం సమస్యలు వెంటాడుతున్నాయి. దీనివల్ల దోమలు విఫరీతంగా పెరుగుతున్నాయి. పంచాయితీల్లో నిధులు కొరత మూలంగా బ్లీచింగ్ పౌడర్, దోమల స్ప్రే పాగింగ్ కూడా చేయడంలేదు. పంచాయితీలకు అవసరమైన పారిశుద్య కార్మికులు కూడా వుండడంలేదు. దీనివల్ల కాలువల్లో పేరుకుపోయిన పూడికలు తీయకపోవడంతో కాలువలన్నీ దుర్గంధభరితంగా వుంటున్నాయి. జ్వరాలు ప్రబలుతున్న గ్రామాలను గుర్తించి ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించాలి. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్స్‌లో మలేరియా పరీక్ష కిట్లు, అవసరమైన మందులు అందుబాటులో వుండేలా చూడాలి. తమరు వెంటనే జోక్యం చేసుకొని గ్రామాలు, పంచాయితీలు, మున్సిపాల్టీలు, కార్పొరేషన్ వార్డులలో పారిశుద్య పనులు వేగవతంగం చేయాలి. అన్ని ప్రాంతాల్లో దోమల స్ప్రేఫాగింగ్ చేయాలి. అన్ని అరోగ్య కేంద్రాల్లో మందులు అందుబాటులో వుండేలా చూడాలని సిపిఎం పార్టీ అనకాపల్లి జిల్లా కమిటీ కోరుతుంది.

## ఉపాధి బకాయిలు చెల్లించాలి, రెండు పూటలా పని రద్దు చేయాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ఉపాధి కూలీలు బకాయిలు చెల్లించాలని రెండు పూటలా పని రద్దు చేయాలని సంవత్సరానికి 200 రోజులు పని కల్పించాలని 400 రూపాయలు కూలీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మక్కువ ఎంపీడీవో ఆఫీస్ వద్ద ధర్నా కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొల్లి గంగు నాయుడు, గిరిజన సంఘం జిల్లా నాయుకులు టి ప్రభాకర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు చేసిన 14 రోజుల్లో బిల్లులు చేయాలని చట్టం లో వున్నప్పటికీ గత 5 వారాలు నుండి బిల్లులు చెయ్యలేదని గత, 7 నెలలు నుండి వ్యవసాయ పనులు లేక, ఇటు ఉపాధి బిల్లులు కాక కూలీలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని అన్నారు, ఎన్నికల ముందు బిల్లులు చేసినట్లు ఎన్నికలు అయినతరువాత బిల్లులు చెయ్యడం లేదని అన్నారు, అలాగే వ్యవసాయము లో యాంత్రీకరణ పెరుగుతున్న కొద్దీ వ్యవసాయ పనిదినాలు తగ్గిపోతున్నాయి అని అన్నారు అందుకని ప్రభుత్వం 200 రోజులు పని దినాలు పెంచి,400/ రూపాయిలు కూలీ ఇవ్వాలని డిమాండ్ చేశారు, మెడికల్ కిట్లు, టెంట్లు ,మంచినీరు, మజ్జిగ సరఫరా చేయాలి అని డిమాండ్ చేశారు, పార , పలుగు, తట్ట ల నిర్వాహణ కోసం డబ్బులు వెయ్యాలని అన్నారు ఈ కార్యక్రమం లో గిరిజన సంఘం నాయకులు అడ్డమెస్వరావు, వెంకటరావు, రమేష్, భాస్కరరావు పాల్గొన్నారు.

## జివిఎంసి 8వ జోన్ లోవాణిజ్య సముదాయాల వేలంపాట

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ 8వ జోన్ పరిధిలో పెందుర్తి నుండి డి.ఎస్.ఎస్ (కొత్త) వాణిజ్య సముదాయాము నందలి 2 షాపు రూములకు బహిరంగ వేలంపాట నిర్వహించబడునని జోనల్ కమిషనర్ హైమావతి పత్రికా ప్రకటన ద్వారా మంగళవారం తెలిపారు.

పైన తెలుపబడిన వాణిజ్య సముదాయాలలో గల షాపు రూములకు 3 సంవత్సరములు కాలపరిమితికి గుత్త కిచ్చుటకు గాను తేది 09-07-2024 న ఉ.గం.11.00 లకు జీవీఎంసీ 8వ జోనల్ కార్యాలయం వేపగుంట నందు బహిరంగ వేలం నిర్వహించబడునని, కావున ఆసక్తి గల వ్యక్తులు గాని, సంస్థలు గాని వేలంపాటలో నిబంధనలకు లోబడి పాల్గొనవలసిందిగా తెలియ జేయడమైనదని జోనల్ కమిషనర్ తెలిపారు.

మరిన్ని వివరాలకు సంబంధిత జోనల్ కార్యాలయం నందు పని వేళలో పర్యవేక్షకులను సంప్రదించగలరని ఆమె తెలిపారు.

(మొదటి పేజీ తరువాయిలు)

### గంజాయి కేసుల్లో అసలైన దోషులకు శిక్ష తప్పదు

గిరిజన యువత గంజాయి కేసుల్లో ఇరుక్కుంటున్నారని, దీనికి ఉపశమనం కల్పించే మార్గంపై ఆలోచిస్తామని చెప్పారు. ఖైదీల సమస్యలను పరిష్కరించేందుకు ఎలాగైతే ముందుకు వెళతామో, జైళ్లలో పని చేసే అధికారులు, సిబ్బంది తాలూక సమస్యలను పరిష్కరించేందుకు కూడా అంతే ప్రత్యేకమైన దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. సివిల్ పోలీసులతో సమానంగా అన్ని రకాల వసతులు, హక్కులు కల్పించేందుకు అధ్యయనం చేసి చర్యలు తీసుకుంటా మన్నారు. పోలీసులకు క్వార్టర్లు, వాహనాలు సమకూరు స్తామని తెలిపారు. కనీస వసతులు కూడా లేని పరిస్థితి అక్కడక్కడా కనిపిస్తోందని, పూర్తి స్థాయిలో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని, అదే రీతిలో వారితో పని చేయిస్తామని మంత్రి పేర్కొన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం అమలుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే శ్రామిక వనంలో ఖైదీలు తయారు చేస్తున్న వస్తువులకు మంచి మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తామని మంత్రి పేర్కొన్నారు.

జైలు సందర్శనలో ఆమె వెంట సూపరింటెండెంట్ కిశోర్ కుమార్, అదనపు సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు, డిప్యూటీ సూపరింటెండెంట్లు రామచంద్రరావు, కమలాకర్ రావు, సివిల్ డీసీపీలు, ఇతర పోలీసు అధికారులు, డిప్యూటీ సివిల్ సర్జన్ ఆర్.వి.ఎస్. కుమార్, సివిల్ సర్జన్లు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా సమస్యలు పరిష్కరించాలి

వచ్చాయన్నారు. సీసీ కెమెరాలు, జీపీఎస్ ట్రాకింగ్, ఆన్‌లైన్ విధానం సరిగా లేకపోవడం వల్ల అక్రమాలు జరిగాయని వివరించారు. ప్రైవేటు ఏజెన్సీలు ఎంత మేర తవ్వకాలు జరిపాయి, ఎంత మేర అమ్మకాలు జరిపాయనే విషయంలో కూడా ఎలాంటి పరిశీలన, పర్యవేక్షణ జరగలేదని వెల్లడించారు. తక్షణం నిర్మాణ రంగానికి అవసరమైన ఇసుకను అందుబాటులోకి తేవడానికి చర్యలు తీసుకోవాలని సీఎం .. అధికారులను ఆదేశించారు.

**రోడ్ల మరమ్మతులకు ప్రాధాన్యం..**

గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రోడ్లు దారుణంగా దెబ్బతిన్నాయని చంద్రబాబు విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా పూర్తి స్థాయిలో రోడ్లను బాగు చేయడం ఒక విధానం అయితే... తక్షణం ప్రజల కష్టాలు తీర్చేందుకు రహదారులపై గుంతలు పూడ్చడం, వెంటనే మరమ్మతులు చేయాల్సిన రోడ్లపై దృష్టి సారించాలని సూచించారు. ఎన్ని కిలోమీటర్ల మేర రోడ్లు.. ఏ మేర దెబ్బతిన్నాయి అనే విషయంలో సత్వరమే నివేదికలు సిద్ధం చేయాలన్నారు. రోడ్ల మరమ్మతులకు సంబంధించి సాంకేతికంగా అందుబాటులోకి వచ్చిన కొత్త విధానాలపై అధ్యయనం చేయాలని దిశానిర్దేశం చేశారు. ప్రస్తుతం వర్షాలు పడుతున్నప్పటికీ వెంటనే మరమ్మతులు చేయాల్సిన రోడ్లపై ప్రణాళికను రూపొందించాలని ఆదేశించారు. ఆర్థిక సమస్యలు ఉన్నా... ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని రోడ్ల మరమ్మతులకు ప్రాధాన్యం ఇస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు.

**ప్రజలపై నిత్యావసర సరకుల భారం తగ్గించాలి..**

నిత్యావసర సరకుల భారం తగ్గించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్రంలో ప్రస్తుతం నిత్యావసర సరకుల ధరలపై వ్యవసాయ, మార్కెటింగ్, సివిల్ సప్లై శాఖల అధికారులు, మంత్రులతో సమీక్ష చేశారు. బియ్యం, కందిపప్పు, టమోటా, ఉల్లి ధరల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించారు. డిమాండ్ కు సరిపడా సరఫరా లేక కంది పప్పు ధర అంతకంతకూ పెరుగుతోందని అధికారులు తెలిపారు. అలాగే టమోటా, ఉల్లిపాయల ధరలు ఒక్కోసారి అనూహ్యంగా పెరగడం వల్ల ప్రజలపై భారం పడుతోందని వెల్లడించారు. ధరల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. నిత్యవసర వస్తువుల ధరల నియంత్రణకు ఆయా సరుకుల దిగుమతుల కోసం అవసరమైన చోట కేంద్రంతో కూడా సంప్రదింపులు జరుపుదామని సీఎం అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 122 రైతుబజార్లు ఉన్నాయని అధికారులు చెప్పగా, నిర్వహణ సరిగా లేక వాటి ఏర్పాటు వెనుక ఉన్న ఉద్దేశం నెరవేరడం లేదని చంద్రబాబు అన్నారు. మంత్రులు కొల్లు రవీంద్ర, బీసీ జనార్దన్‌రెడ్డి, కె.అచ్చెన్నాయుడు, నాదెండ్ల మనోహర్‌తో పాటు ఆయా శాఖల ఉన్నతాధికారులు సమీక్షల్లో పాల్గొన్నారు.

### 9 నెలల క్రితం మిస్సయిన అమ్మాయిని 48 గంటల్లో పట్టుకున్నాం: డిప్యూటీ సీఎం పవన్

తల్లిదండ్రులు కూడా పిల్లల విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలి. ఆడపిల్లల అదృశ్యంపైన పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడి ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసేలా చూస్తా. పోలీసుల సంఖ్యాబలం పెరగాల్సిన అవసరం ఉంది.

ఉప్పాడ తీరం కోతకు గురవుతున్న నేపథ్యంలో దాన్ని ఎలా రక్షించుకోవాలనే అంశంపై క్షేత్రస్థాయి పర్యటన చేస్తా. ఈ పర్యటన పూర్తయ్యేలా సహకరించాలని అక్కడి యువతను కోరుతున్నా. తీరం కోత గురించి నిపుణుల బృందం అధ్యయనం చేస్తుంది. ఎక్కువ మంది తెలుగు వాళ్లు విదేశాల్లో ప్రస్తుతం సీఈవోలుగా ఉన్నారు. మనదేశానికి, రాష్ట్రానికి సంబంధించిన యువత ప్రతిభను ఇక్కడే వినియోగించుకునేలా అవకాశాలు కల్పించాలి. శాస్త్రీయ పరిశోధనలను ప్రోత్సహించేలా చర్యలు చేపట్టాలి" అని పవన్ కల్యాణ్ అన్నారు.

### రాహుల్ గాంధీ వెంటనే హిందువులకు క్షమాపణ చెప్పాలి : పురందేశ్వరి

1975లో దేశవ్యాప్తంగా ఎమర్జెన్సీ విధించి రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసిన వారు, వేలాది మంది సిక్కులను ఊచకోత కోసిన వారు పార్లమెంటులో నీతులు పలకడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. హిందువులు అందరూ అసత్యాలు పలుకుతారని, వారు హింసకు పాల్పడతారని రాహుల్ గాంధీ నిన్న లోక్ సభలో అన్నారని పురందేశ్వరి ఆరోపించారు.

రాహుల్ వ్యాఖ్యలు దేశంలో హైందవ ధర్మాన్ని ఆచరిస్తున్న కోట్లాదిమంది హిందువుల మనోభావాలను దెబ్బతీశాయని విమర్శించారు. రాహుల్ గాంధీ వెంటనే దేశంలోని హిందువులందరికీ క్షమాపణలు చెప్పాలని పురందేశ్వరి డిమాండ్ చేశారు.

### వీధి కుక్కలకు యాంటి బర్త్ కంట్రోల్ ఆపరేషన్ లు చేపట్టాలి

సూచించారు..నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో కుక్కల బెడద తగ్గించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కమిషనర్ ను ఆదేశించారు.సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం వీధి కుక్కలకు యాంటి బర్త్ కంట్రోల్ ఆపరేషన్ లు నిర్వహించేలా స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని కమిషనర్ ను మంత్రి నారాయణ ఆదేశించారు.

### ఎన్డీయే ఎంపీలకు ప్రధాని దిశానిర్దేశం

చేసినట్లు వివరించారు. పార్లమెంట్ నిబంధనలను గౌరవించాలన్నారు. దేశ ప్రధాని ప్రసంగించే సమయంలో దేశ ప్రజలందరూ చూస్తూ ఉంటారని, దేశ నాయకుడిపై చాలా మంది ఆసక్తిని కనబరుస్తారన్నారు. అందుకే పార్లమెంట్ నాయకుడి మాట శ్రద్ధగా వినాలని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అదే విధంగా జూన్ 2న పార్లమెంట్‌లో రాష్ట్ర పతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానం తెలిపిన తరువాత రేపు ఎగువసభ అయిన రాజ్యసభలో మధ్యాహ్నం 12 తర్వాత ప్రధాని మోదీ ప్రసంగం ఉంటుందని స్పష్టం చేశారు. రాజ్యసభ ఛైర్మెన్ ఆదేశాలను అనుసరించి మరిన్ని వివరాలు తెలియజేస్తామన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** గత నెల పాడేరు ఘాట్ రోడ్ లో ప్రమాదం కు గురై మృతి చెందిన కుటుంబాలకు మంగళవారం ఆర్థిక సహాయం చేసే కార్యక్రమం జరిగింది. భీమిలి జోన్ 4 వ డివిజన్ కె నగరపాలెం లో జరిగిన కార్యక్రమం లో అదే గ్రామం కు చెందిన మరిడిమాంబ సౌండ్స్ కు చెందిన వ్యక్తులు ప్రమాదంలో మృతి చెందడం గాయపడం జరిగిన దృష్ట్యా గ్రామం కు చెందిన శ్రీ దుర్గా దేవి సప్లయిర్స్, లైటింగ్, డెకరేషన్ సంక్షేమ సంఘము ప్రమాదం కు గురి అయినవ్యక్తుల కుటుంబాలకు 20 వేల రూపాయిల ఆర్థిక సహాయం చేసారు. కార్యక్రమం లో సంఘము కు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

# విశాఖ సమాచారమ్

బుధవారం 03-07-2024


## షష్టిపూర్తి అంటే ఏంటీ..
### ఎందుకు చేస్తారు

మానవుని సంపూర్ణ ఆయుర్దాయం 120 సంవత్సరాలు అని జ్యోతిష్య శాస్త్రం చెబుతున్నది..

60 సంవత్సరాలు నిండినప్పుడు చేసుకునేది షష్టిపూర్తి..

ప్రతివారికీ మృత్యువు 60 వ యేట ఉగ్రరథుడు అను పేరుతో, 70 వ యేట భీమరథుడు అను పేరుతో, 78 వ యేట విజయరథుడు అనుపేరుతో ఎదురుచూస్తుంటాడు..

ఆరోగ్య సమస్యలకు తట్టుకోవటానికి చేసే శాంతి ప్రక్రియ షష్టిపూర్తి..

బృహస్పతి, శని 30 సంవత్సరాలకు మానవుని జన్మకాలంలో ఉన్నరాశికి చేరటానికి 60 సంవత్సరాలు పడుతుంది..

వాళ్ళిద్దరూ తాము బయలుదేరిన రాశికి చేరుకోవటంతో మానవుని జీవితం మరలా ప్రారంభమవుతుంది. తిరిగి జీవితం ప్రారంభం ఐనట్లు సంకేతం..

మానవుడు పుట్టిన తెలుగు సంవత్సరాలు (60) నిండుతాయి కనుక షష్టిపూర్తి..

షష్టిపూర్తి సందర్భంగా ఆయుష్కామన యజ్ఞము చేస్తారు. ఆయువును కోరి చేయు యజ్ఞము ఆయుష్కామనయజ్ఞము..

పెద్దలు ఈ ఆయుష్కామన యజ్ఞాన్ని చేసే పద్ధతిని ఇలా చెప్పారు..

"తెల్లని నూతన వస్త్రముపై తూర్పు దిక్కుగా 12 గీతలు గీచి వాటిమీద అయిదు గీతలు గీసి మొత్తము 60 గదులు వచ్చే విధంగా చేస్తారు..

వరుసకు 12 అయిదు వరుసలు తూర్పు దిక్కున బియ్యం పోసి కలశం ఉంచుతారు..

ప్రభవ నుంచి క్షయ వరకు 60 సం" అధిదేవతలతో ఆవాహన చేస్తారు..

దక్షిణాయన ఉత్తరాయణ దేవతలను, 6 ఋతువులను 12 మాసములను ఆవాహన చేస్తారు..

పక్షములను, తిథులను వారములను - వారదేవతలు అయిన - సూర్యుడు, చంద్రుడు, అంగారకుడు, బుధుడు, గురువు, శుక్రుడు, శనిని ఆవాహన చేస్తారు - వీరికి అధిదేవతలు - అగ్ని, జలము, భూమి, విష్ణువు, ఇంద్రుడు, ప్రజాపతి లని ఆవాహన చేస్తారు - వీరికి అధిదేవతలు శివుడు, దుర్గ, కుమారస్వామి, బ్రహ్మ - ఇంకా ఏకాదశ రుద్రులు, నక్షత్ర దేవతలు 27 యోగములు 11 కరణములు ఇలా అందరి దేవి దేవతా స్వరూపాలని మృత్యుంజయుని ఆవాహన చేసి బ్రాహ్మణోత్తములు మంగళా చరనములతో వేదయుక్తంగా ఈ కార్యక్రమం జరిపిస్తారు..

అపమృత్యు నివారణార్థం హెూమాల్ని, జపాలని కుడా చేస్తారు. తదుపరి బ్రహ్మణులను సత్కరించి బంధుమిత్రులతో విందు ఆరగిస్తారు. పూర్వకాలంలో పురుషుడు ఏ వేడుక చేసుకున్నా భార్యకు కూడా జరిగినట్టే భావించేవారు కనుక స్త్రీలకు మళ్ళీ విడిగా షష్టిపూర్తి చేసే ఆచారంలేదు..

పెళ్లి సాధారణంగా జరగాలి. షష్టిపూర్తి ఘనంగా జరగాలని పెద్దల మాట. ఎందుకంటే షష్టిపూర్తి దృఢమైన ఆత్మీయతల సుగంధం పరిమళించే సందర్భం కనుక..

బిడ్డలు తమ కృతజ్ఞతను తమ తల్లిదండ్రులకు అర్పించుకొనే అపురూప సందర్భం షష్టిపూర్తి.

## భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పున రుద్ధరించాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పున రుద్ధరించి,సంక్షేమ బోర్డు ద్వారా కార్మికులు సంక్షేమ పథకాలు యివ్వాలని ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ కోరారు. మండలంలోని మూలపేట, మామిడి పాలెం గ్రామంలో సోమవారం భవన నిర్మాణ కార్మికులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 2013న దివంగత సీఎం వైఎస్సార్ పాలనలో కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి, వారి సమస్యలు పరిష్కరించారని తెలిపారు. ఆ తర్వాతి ప్రభుత్వాలు సంక్షేమ బోర్డును పెద్దగా పట్టించుకోలేదన్నారు. దీంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. పని ప్రదేశంలో ప్రమాదం జరిగి, ఆస్పత్రి పాలైనా, చని పోయినా, సహజ మరణం పొందినా పట్టించుకునే నాథుడు లేడని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ వ్యాప్తం గా ఒకే తరహాలో భవన నిర్మాణ కార్మికులకు సం క్షేమ పథకాలు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో బోర్డు మండల అధ్యక్షుడు సీహెచ్ అప్పలరాజు, కార్యదర్శి మారేడుపూడి సత్య నారాయణ, చిన్ని గణేష్,పల్ల నాగరాజు, ఉప్పిలి ఆదినారాయణ, బర్నికానసత్తిబాబు, గుళివిందుల రాము నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా జిల్లాలో ఫించన్ల పంపిణీ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** నూతన ప్రభుత్వం ఏర్పడిన తదుపరి మొట్టమొదట సారిగా జిల్లాలో ఫించన్ల పంపిణి విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అన్నారు. మిరియాల కోలనీ సచివాలయం పరిధిలో గల వుట్ పేట నుందు ఫించన్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా టి.వెంకటప్పాజి నకు వృద్ధాప్య ఫించను 7000 రుపాయలు, ములుకూరి శివరామక్రిష్ణ మరియు పి.వీరుయదవ్ లకు ఒక్కొక్క రికి రూ.6000లు చొప్పున విభిన్నప్రతి భావంతులకు ఫించను జిల్లా కలెక్టరు అందజేశారు. అదే విధంగా సబ్బవరం మండలం గొటివాడ సచివాలయం బొండవాని పాలెం శివారు గ్రామంలో పించన్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో 2,64,033 పింఛన్లకు గాను రూ. 174 కోట్ల 67 లక్షలు పంపిణి చేయడం జరిగిందన్నారు. బొండవానిపాలెం గ్రామంలో 409 పించన్లకు గాను 376 పించన్లు పంపిణీ చేయడం జరిగింద న్నారు. జిల్లాలో మొదటి రోజు సుమారు 90 శాతం పైగా పంపిణి పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టరు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రాజక్ట్ డైరెక్టర్ శచీదేవి, డి.ఎల్.డి.ఒ.మంజలవాణి, ఎపిడి డైజి, పెన్షన్స్ డిపియం వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తం గా ఉండాలి



**పార్వతీపురం,కొమరాడ మండలం, (విశాఖ సమాచారమ్):** సీజనల్ వ్యాదులు ప్రబలకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా అధికారి(డిఎంఓ) డాక్టర్ టి. జగన్మోహన్ రావు ఆదేశించారు. మంగళవారం కునేరు రామభద్రపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ఆశ డే కార్యక్రమంలో ఆయన పాల్గొని ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష చేసారు. ఏ గ్రామాల్లో సీజనల్ జ్వరాలు నమోదు అవుతున్నాయి, అక్కడ ఏ విధమైన నివారణ చర్యలు చేపడుతున్నారు,అందచేస్తున్న చికిత్స తదితర అంశాలపై ఆయా గ్రామలవారీగా సిబ్బందిని ఆరా తీశారు.జ్వర నిర్ధారణ పరీక్షలు క్షేత్ర స్థాయిలో నిర్వహించాలని, జ్వరపరీక్షల కొరకు ప్రజలు ఆసుపత్రి ప్రయాస పడి వచ్చే పరిస్థితి ఉండకూడదన్నారు. గ్రామాల్లో సీజనల్ మలేరియా,డెంగ్యూ తదితర సీజనల్ జ్వరాలు సకాలంలో గుర్తుంచడం లో నిర్లక్ష్యం వహిస్తే తగు చర్యలు తప్పవని హెచ్చరించారు. మారుమూల గిరిజన గ్రామాల ప్రజలకు ఆ పరిధిలో ఉండే వెల్నెస్ కేంద్రాల ద్వారా వైద్య సేవలు అందించాలన్నారు.స్టాప్ డయేరియా కాంపెయిన్ ద్వారా ప్రజల్లో అవగహన కల్పించాలని, ఓఆర్ఎస్, జింక్ కార్నర్స్ ఏర్పాటు చేయాలని అన్నారు.ముఖ్యంగా శిశువులు, గర్భిణీల ఆరోగ్యాన్ని పర్యవేక్షించాలన్నారు. క్షేత్రస్థాయిలోనూ మరియు ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సిబ్బంది అందు బాటులో ఉంటూ వ్యాదులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేసారు.అనంతరం డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవం సందర్భంగా అవగాహన పిహెచ్సి ప్రాంగణంలో అవగాహన సదస్సు నిర్వహించి స్లొగన్స్ తెలిపారు.ఈ కార్యక్రమం లో డాక్టర్ టి .గణేష్ పట్నాయక్, మలేరియా సబ్ యూనిట్ అధికారి ధనుంజయ కుమార్, సిహెచ్ఓ బంగారు బాబు, సూపర్ వైజర్స్ శోభ,కృష్ణ శారద,బద్రి నారాయణ, వైద్య సిబ్బంది మరియు ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్టాప్ డయేరియా కార్యక్రమం

**చోడవరం, (విశాఖ సమాచారమ్):** చోడవరం మండలం గౌరవరం గ్రామంలో పీహెచ్సీ స్టాప్ డయేరియా కార్యక్రమంలో భాగంగా చోడవరం ఎమ్మెల్యే కేఎస్ఎన్ ఎస్ రాజు గారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో జూలై 1 నుండి 31 వ తారీకు వరకు. డయేరియా వ్యతిరేక మాసత్వము. జరుపబడును. దీనిలో భాగంగా ప్రతి గ్రామంలోనూ మలేరియా. డెంగ్యూ. మరియు డయేరియా వ్యాధులు పై అవగాహన కల్పించే కార్యక్రమంలో నిర్వహించాలని అలాగే వర్షాకాలం కావడం చేత అన్ని మంచినీళ్లు క్లీనింగ్ చేసిన నీటిని వాడు మాత్రమే వాడాలని తద్వారా సీజనల్ వ్యాధులకు. డయేరియా. కామెర్లు.టైఫాయిడ్. వంటి సీజన్లో వ్యాధులకు ప్రజలు గురి కాకుండా దోహదపడుతుందని డాక్టర్ ప్రసాద్ గారు. డాక్టర్ దీపక్ గారు. అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో భాగంగా కెఎస్ఎన్ఎస్ రాజుగారు పీహెచ్సీ సందర్శించి వచ్చిన పేషెంట్లకు రక్త పరీక్షల గురించి మందులు సకాలంలో అందుతున్నాయా లేదా అని స్థానికులను అడిగి తెలుసుకున్నారు పీహెచ్సీ సిబ్బందిని వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో భాగంగా మండల



పార్టీ అధ్యక్షుడు బొడ్డెడు గంగాధర్ గారు చోడవరం మాజీ సర్పంచ్ వెంకటస్వామి నాయుడు భోగాపురం పాలసొసైటీ అధ్యక్షుడు ఆడారి రాము గారు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల సంతోషమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం



**విజయనగరం:** ప్రజల ముఖాల్లో చిరునవ్వు, వారి జీవితాల్లో సంతోషాన్ని నింపడమే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి లక్ష్యమని, రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్ఆర్ఐ వ్యవహారాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టేందుకు ముఖ్యమంత్రి ఎంతగానో తపిస్తున్నారని ఆయన అన్నారు. గంట్యాడ మండలంలోని గొర్రిపాటి బుచ్చి అప్పారావు తాటిపూడి రిజర్వాయర్ నుంచి మంత్రి శ్రీనివాస్ మంగళవారం సాగునీటిని విడుదల చేశారు.

ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ, తాటిపూడి రిజర్వాయర్ శివారు భూములకు కూడా సాగునీరు అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గంట్యాడ, జామి, ఎస్.కోట మండలాల్లోని 35 గ్రామాల్లో సుమారు 15,365 ఎకరాలకు సాగునీరు అందించే తాటిపూడి రిజర్వాయర్ ఈప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తుందన్నారు. అయితే గత ప్రభుత్వం సాగునీటి రంగాన్ని నిర్లక్ష్యం చేసిందని, కాలువలు పూడికలతో నిండిపోయాయని అన్నారు. వచ్చే ఏడాది నాటికి అన్ని కాలువల్లో పూడికలను తొలగిస్తామని చెప్పారు. ఎంఎస్ ఛానల్ పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని తెలిపారు. విశాఖపట్నం త్రాగునీటి అవసరాలను తీరుస్తున్న ఈ రిజర్వాయర్ అభివృద్ధికి విశాఖనుంచి రావాల్సిన నిధులకోసం ప్రయత్నం చేస్తామని అన్నారు. పూర్తి భద్రతా ప్రమాణాలతో బోటును పునరుద్ధరించి, ఈ ప్రాంతాన్ని పర్యాటకపరంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో పండుగ వాతావరణంలో ఎన్టిఆర్ భరోసా పింఛన్ల పంపిణీ నిన్న జరిగిందని, వృద్ధులు, వితంతువులు, వికలాంగుల కళ్లలో సంతోషాన్ని చూశామని అన్నారు. పెద్దవాళ్ల కష్టఫలితాన్నే మనం అనుభవిస్తున్నామని, వారి సేవలకు గుర్తింపుగా పింఛన్ ఇవ్వడం మన బాధ్యత అని మంత్రి పేర్కొన్నారు.

జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మాట్లాడుతూ, వ్యవసాయం, సాగునీరు, విద్య, వైద్య రంగాలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు చెప్పారు. ఆయా రంగాల అభివృద్ధికి ప్రణాళికలను రూపొందిస్తున్నామని అన్నారు. తాటిపూడి రిజర్వాయర్ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఎస్.కోట ఎంఎల్ఏ కోళ్ల లలితకుమారి మాట్లాడుతూ, బుచ్చి అప్పారావు కృషితో విశాఖకు త్రాగునీరు, ఈ ప్రాంతానికి సాగునీరు అందించేందుకు గోస్తనీ నదిపై నిర్మించిన తాటిపూడి రిజర్వాయర్ జీవనాడి లాంటిదని పేర్కొన్నారు. మూడు మండలాల్లోని సుమారు 35 గ్రామాల్లోని 40వేల మంది రైతుల భూములను ఈ రిజర్వాయర్ సస్యశ్యామలం చేస్తోందని చెప్పారు.

పార్లమెంటరీ నియోజకవర్గ టిడిపి అధ్యక్షులు కిమిడి నాగార్జున మాట్లాడారు. తమది చేతల ప్రభుత్వమని, రైతుల సమస్యల పరిష్కారానికి పూర్తిస్థాయిలో కృషి చేస్తామని అన్నారు. స్థానిక రైతు, టిడిపి నాయకుడు రొంగలి కృష్ణ మాట్లాడుతూ, తాటిపూడి ఆయుకట్టు రైతులు, ఈ ప్రాంత ప్రజల సమస్యలను వివరించారు. కార్యక్రమంలో ఆర్డిఓ ఎం.వి.సూర్యకళ, ఇరిగేషన్ ఇఇ సీతారామనాయుడు, డిఇ గోవిందరావు, జెఈ తమ్మినాయుడు, ఎంపిడిఓ భవాని, తాశిల్దార్ నీలకంఠేశ్వరరెడ్డి, స్థానిక నాయకులు, ఆయుకట్టు రైతులు పాల్గొన్నారు.

## ప్రతిభ గల ఛాత్రోపాధ్యాయిలకు బహుమతుల ప్రదానం



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** స్థానిక జిల్లా విద్యా శిక్షణ సంస్థ లో శిక్షణ పొందుతున్న ఛాత్రోపాధ్యాయుల( విద్యార్థులు) కు మంగళవారం నగదు బహుమతులు అందజేసే కార్యక్రమం జరిగింది. కార్యక్రమం లో భాగం గా రెండవ సెమిస్టర్ పబ్లిక్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన రొంగలి శ్యామల( ప్రధమ బహుమతి),హరి ప్రియ( ద్వితీయ బహుమతి), సమీర బాల( తృతీయ బహుమతి ) కు ప్రిన్సిపాల్ జ్యోతి కుమారి నగదు బహుమతులను అందజేశారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ కాలాన్ని వృధా చేయకుండా ప్రణాళిక బద్ధం గా ఇష్టపడి చదివితే తప్పక విజయం సాధిస్తారని ఆమె అన్నారు. కార్యక్రమం లో అధ్యాపకులు జె మాధవి, ఎల్ సుధాకర్, నాగేశ్వరరావు, త్రినాథరావు, గొట్టేటి రవి తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ క్యాంప్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి రోటరీ మరియు రోటరీ బ్లడ్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో విశాఖపట్నం రోటరీ బ్లడ్ బ్యాంకు వారు వచ్చి డోనర్స్ దగ్గర నుంచి బ్లడ్ సేకరించారు. ఈ కార్యక్రమంలో 43 యూనిట్లు సేకరించినట్టు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నర్ మురళీ కృష్ణ,ప్రెసిడెంట్ రాజేష్ కుమార్ సెక్రెటరీ అనిల్ , కోశాధికారి సత్యేంద్ర ఇతర క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం డిస్ట్రిక్ట్ గవర్నర్ విజయనగరం డాక్టర్ వెంకటేశ్వరరావు ప్రోత్సాహంతో జరిగింది టార్గెట్ 2425 యూనిట్లు సేకరించడం టార్గెట్ గా చేసుకున్నారు డిస్ట్రిక్ట్ లో 84 క్లబ్స్ ఈ కార్యక్రమం చేపడుతున్నారు.

## వైద్యులే ప్రాణ దాతలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జాతీయ వైద్యులు దినోత్సవం సందర్భంగా ప్రజా ఆరోగ్య వేదిక ఆంధ్రప్రదేశ్ మెడికల్ & సేల్స్ రేప్ యూనియన్ డా. పి.రామారావు డా. వై.ఎల్.నర్సింగరావు, డా. పి. .రాధాకృష్ణన్ డా. ఎం.ప్రేమ్ జీతోే అనే నలుగురి ప్రజా వైద్యులు ను డాబా గార్డెన్స్ లలితా కాలని వద్ద గల అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో సన్మానించారు. ఈ కార్యక్రమానికి ప్రజ ఆరోగ్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.కామేశ్వరరావు . అధ్యక్షత వహించారు. ఆ నలుగురికి మెడికల్ రిప్ ల జాతీయ కమిటీ సభ్యులు వేదికకు ఆహ్వానించారు. ప్రముఖ మానసిక వ్కెద్య నిపుణులు డా. ఎన్.ఎన్.రావు నలుగురికి సన్మానించారు. అనంతరం నలుగురు వైద్యులు మాట్లాడారు. చివరగా మెడికల్ రిప్ రాష్ట్ర కార్యదర్శి కె.వి.పి. చంద్రమౌళి వందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మెడికల్ రిప్ లు డాక్టర్ లు ప్రజ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులతోనే ఆరోగ్యానికి మేలు

**విజయనగరం:** ప్రజల ఆరోగ్యం కోసం ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల వినియోగం ప్రోత్సహించాల్సి వుందని జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్ అన్నారు. ప్రతి ఒక్కరూ తమ కుటుంబ, తమ ఆరోగ్యంకోసం యీ ఉత్పత్తులనే వినియోగించాలని పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సి వుందన్నారు. కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయ, ఉద్యాన ఉత్పత్తుల ప్రదర్శన, విక్రయాలను జాయింట్ కలెక్టర్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన రైతు శాస్త్రవేత్తలు, మెంటార్ లు ఏటిఎం, ఏ1 విధానాల ద్వారా పండించిన వ్యవసాయ, ఉద్యాన ఉత్పత్తులను తిలకించి ఆయా వ్యవసాయోత్పత్తుల పంట దిగుబడి, వాటి ద్వారా లభిస్తున్న ఆదాయం, వాటి మార్కెటింగ్ అంశాలపై రైతులతో, వ్యవసాయ అధికారులతో మాట్లాడి తెలుసుకున్నారు. ముఖ్యంగా యీ ఉత్పత్తులను పండించడం ద్వారా రైతుల ఆదాయంలో తగ్గుదల వుండదనే అంశాన్ని రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఏటిఎం మోడల్ గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. సంవత్సరం పొడవునా రైతులకు ఆదాయం లభించేలా ఒకే వ్యవసాయ క్షేత్రంలో వివిధ రకాల పంటలను పండించడం ద్వారా వివిధ కాలాల్లో ఆ పంట ఉత్పత్తుల ద్వారా ఆదాయం పొందడమే యీ మోడల్ ప్రత్యేకత అని వారు వివరించారు. ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల విక్రయం కోసం ఏదైనా వేదికను ఏర్పాటు చేయడం అవసరమని జాయింట్ కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వి.టి.రామారావు, ప్రకృతి వ్యవసాయ విభాగం డి.డి. ఆనంద్, వ్యవసాయ శాఖ డి.డి.లు ప్రకాష్, హేమసుందర్, ఏపిసిఎన్.ఎఫ్. ప్రతినిధి రమేష్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు రత్నం తదితరులు పాల్గొన్నారు.

# ఒక ప్రత్యేక పద్ధతిలో కాఫీ తాగితే త్వరగా బరువు తగ్గుతారు



అధిక శరీర బరువు తగ్గడానికి, వ్యాయామం, ఆహారం మరియు అనేక ఇతర విషయాలను అనుసరిస్తుంటారు. అయితే చాలా సార్లు ఫలితాలు ఆశించిన స్థాయిలో రావడం లేదు. దాంతో చాలామంది సహనం కోల్పోతారు. కాఫీ తాగడం వల్ల బరువు తగ్గడం సాధ్యమవుతుందని మీకు తెలుసా?

చాలా ఇళ్లలో రోజును ఒక కప్పు వేడి కాఫీతో ప్రారంభిస్తారు. ఉదయాన్నే కెఫీన్ మోతాదు బద్ధకాన్ని పోగొట్టడానికి మరియు శరీరాన్ని ఉత్తేజపరిచేందుకు చాలా సహాయపడుతుంది. కొందరు పాలు మరియు పంచదారతో కాఫీ తాగితే, మరికొందరు చక్కెర లేని కాఫీని ఇష్టపడతారు. అయితే, బరువు తగ్గడానికి, రోజువారీ ఆహారంలో కొన్ని ప్రత్యేకమైన కాఫీలను చేర్చాలి. బరువు అదుపులో ఉండాలంటే ఎలాంటి కాఫీ తాగాలో ఇప్పుడు తెలుసుకుందాం.

**దాల్చినచెక్కతో కాఫీ** : దాల్చిన చెక్కలో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. కెఫిన్‌తో కలిపిన యాంటీఆక్సిడెంట్లు జీవక్రియ రేటును పెంచుతాయి మరియు బరువు తగ్గడాన్ని వేగవంతం చేయడంలో సహాయపడతాయి. ఒక కప్పు బ్లాక్ కాఫీలో టీస్పూన్ దాల్చినచెక్క మరియు తేనె కలిపి తీసుకుంటే ఈ ట్రిక్ పని చేస్తుంది చేస్తుంది.

**నిమ్మకాయతో కాఫీ** : ఒక కప్పు కాఫీలో సగం నిమ్మకాయ రసాన్ని జోడించడం వల్ల బరువు నియంత్రణలో ప్రభావవంతంగా ఉంటుంది. ఈ మిశ్రమంలోని కెఫిన్, సిట్రిక్ యాసిడ్ మరియు విటమిన్ సి జీవక్రియను పెంచడానికి మరియు కొవ్వును కాల్చే హార్మోన్లను సక్రియం చేయడానికి సహాయపడతాయి.

ఒక కప్పు కాఫీలో సగం నిమ్మకాయ రసం మరియు కొద్దిగా దాల్చిన చెక్క పొడిని త్రాగాలి. ఈ పానీయం శరీరం నుండి విషాన్ని తొలగిస్తుంది మరియు త్వరగా బరువు తగ్గిస్తుంది. అంతేకాకుండా, విటమిన్ సి పుష్కలంగా ఉన్న ఈ పానీయం రోగనిరోధక శక్తిని పెంచడంలో కూడా సహాయపడుతుంది.

**బ్లాక్ కాఫీ** : జీవక్రియ రేటును పెంచడంలో బ్లాక్ కాఫీ చాలా ప్రభావవంతంగా ఉంటుంది. కాఫీలో ఉండే కెఫిన్ ఎనర్జీ లెవల్స్‌ను పెంచడంలో సహాయపడుతుంది. అంతేకాదు, కాఫీలోని క్లోరోజెనిక్ యాసిడ్ కొవ్వును కాల్చే ప్రక్రియను కూడా వేగవంతం చేస్తుంది. బ్లాక్ కాఫీ ప్రభావాన్ని పెంచడానికి చిటికెడు జాజికాయ పొడిని జోడించవచ్చు. ఇది రోగనిరోధక శక్తిని మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుంది.

**డార్క్ చాక్లెట్ కాఫీ** : డార్క్ చాక్లెట్‌లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి మరియు మోనోశాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఈ రెండు పదార్థాలు కాఫీతో కలిపి జీవక్రియ రేటును పెంచుతాయి మరియు బరువు తగ్గడంలో సహాయపడతాయి. ఈ కాఫీ తాగడం వల్ల చాలా సేపు కడుపు నిండుగా ఉంటుంది మరియు ఆకలి అనుభూతిని తగ్గిస్తుంది.

# ఈ ఆహారపదార్థాలు రక్తంలో కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి




తీవ్రమైన జీవనశైలి మరియు అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్ల వల్ల కొలెస్ట్రాల్ సమస్యలు ఇప్పుడు సర్వసాధారణం. అయితే, కొలెస్ట్రాల్ తప్పనిసరిగా చెడ్డది కాదు. బదులుగా, కొలెస్ట్రాల్ శరీరంలో చాలా ముఖ్యమైన విధులను కలిగి ఉంటుంది. కణాల నిర్మాణంలో కొలెస్ట్రాల్ ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. నాడీ కణాలను రక్షించడానికి, విటమిన్లు మరియు హార్మోన్లను తయారు చేయడానికి కూడా పనిచేస్తుంది.

**కొలెస్ట్రాల్ రెండు రకాలు** - LDL మరియు HDL. LDL చెడు కొలెస్ట్రాల్, మరియు HDL మంచి కొలెస్ట్రాల్. రక్తంలో ఎల్‌డిఎల్ స్థాయి పెరిగినప్పుడు, శరీరంలో అన్ని సమస్యలు తలెత్తుతాయి. రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలు ఎక్కువగా ఉంటే స్ట్రోక్ మరియు గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతుంది. శరీరంలో కొలెస్ట్రాల్ పెరగడానికి అనారోగ్యకరమైన ఆహారం ఖచ్చితంగా ఒక కారణం. ప్రతిరోజూ తప్పుడు ఆహారం తీసుకోవడం వల్ల శరీరంలో సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. కాబట్టి ప్రతి ఒక్కరూ ఈ విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి.

**ప్రాసెస్ చేసిన మాంసాలు:** ప్రాసెస్ చేయబడిన మాంసం సాధారణంగా మాంసం యొక్క కొవ్వు భాగాన్ని మాత్రమే ఉపయోగిస్తుంది. ఇందులో కొలెస్ట్రాల్ మరియు సంతృప్త కొవ్వు చాలా ఎక్కువగా ఉంటుంది. శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయి ఎక్కువగా ఉన్నవారికి, అలాంటి ఆహారం వారి గుండెకు చాలా హానికరం.

**కాల్చిన ఆహారం** : కుకీలు మరియు బ్రెడ్ తినడానికి మంచివి అయినప్పటికీ, అవి ఆరోగ్యానికి అంత మంచిది కాదు. ఈ ఆహారాలలో వెన్న మరియు చక్కెర చాలా ఉంటాయి, ఇది మన శరీరానికి ప్రయోజనం కలిగించదు, కానీ హాని చేస్తుంది. ముఖ్యంగా రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలు ఎక్కువగా ఉన్నవారు ఈ రకమైన ఆహారాన్ని అస్సలు తినకూడదు.

**వేయించిన ఆహారం** : డీప్ ఫ్రైడ్ ఫుడ్ మన ఆరోగ్యానికి ఖచ్చితంగా మంచిది కాదు. ఇలాంటి ఆహారాలు కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. ఇవి శరీరంలో క్యాలరీ స్థాయిని కూడా పెంచుతాయి.

**ఫాస్ట్ ఫుడ్** : పరిశోధన ప్రకారం, ఫాస్ట్ ఫుడ్ గుండె జబ్బులు మరియు ఊబకాయంతో సహా అనేక దీర్ఘకాలిక పరిస్థితులకు కారణమవుతుంది. క్రమం తప్పకుండా ఫాస్ట్ ఫుడ్ తినేవారిలో కొలెస్ట్రాల్, శరీరంలో కొవ్వు మరియు మంట ఎక్కువగా ఉంటుంది.

**డెజర్ట్** : ఐస్ క్రీం, కేకులు, పేస్ట్రీలలో కొలెస్ట్రాల్, చక్కెర, అనారోగ్యకరమైన కొవ్వులు మరియు చాలా కేలరీలు అధికంగా ఉంటాయి. వీటిని ఎక్కువగా తినడం వల్ల బరువు పెరగడంతోపాటు మధుమేహం, గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉంది.

# బాదంతో ఎన్నో ప్రయోజనాలు, కొన్ని ప్రమాదాలు



బాదం పప్పుల వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుంది. బాదం పప్పుల్లో శరీరానికి కావలసిన ఎన్నో ప్రోటీన్లు, కొవ్వులు, విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా ఉన్నాయి. ఈ కారణంగానే నిత్యం బాదం పప్పులను తినాలని, అప్పుడే ఆరోగ్య సమస్యలు దూరం కావడంతో పాటు ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. అయితే కొందరు మాత్రం బాదం పప్పులను తినకూడదు. తింటే ఆరోగ్య ప్రయోజనాలేమో కానీ సమస్యలు తీవ్రతరం అవుతాయి. ఇంతకీ ఎవరెవరు బాదం పప్పులను తీసుకోకుడదు?

**కిడ్నీ స్టోన్స్**: బాదం పప్పుల్లోని అక్సలేట్ అనే కెమికల్ కిడ్నీ రోగులకు మంచిది కాదు. కిడ్నీ స్టోన్స్ ఉన్నవారు బాదం పప్పులను తింటే సమస్య తీవ్రతరం అవుతుంది.

**ఎసిడిటీ**: బాదం పప్పుల్లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఈ కారణంగా గ్యాస్, అజీర్తి వంటి జీర్ణ సమస్యలు నయం అవుతాయి. అయితే ఫైబర్ ఎక్కువగా ఉన్నందున బాదం పప్పులను మరీ అధికంగా తింటే సమస్యలు తగ్గకపోగా తీవ్రతరం అవుతాయి.

**అధిక రక్తపోటు**: రక్తపోటు సమస్యతో బాధపడేవారు బాదం పప్పులను అసలు తినకూడదు. రక్తపోటును నియంత్రించేందుకు మందులను తీసుకుంటున్నందునే బాదం పప్పులను తీసుకోకూడదు. ఆ మందులు వాడేవారు బాదం తింటే ఆరోగ్య సమస్యలు పెరుగుతాయి, ఇంకా బీపీ ఎలెవ్స్ పెరుగుతాయి.

**బరువు తగ్గాలనుకునేవారు**: బాదం పప్పులు అధిక మొత్తంలో క్యాలరీలు, కొవ్వులను కలిగి ఉంటాయి. ఈ కారణంగా బాదం తిన్నవారు బరువు పెరిగే అవకాశం ఉంది. కాబట్టి బరువు తగ్గాలనుకునేవారు బాదం పప్పుకు దూరంగా ఉండాలి.

# యూరిక్ యాసిడ్ పేషెంట్స్ ఇవి తింటే ఇక నొప్పులే ఉండవు

**యూరిక్ యాసిడ్ నిరోధించే ఆకులు** : యూరిక్ యాసిడ్ అంటే మరేదో కాదు మనిషి రక్తంలో నిల్వ ఉండే ఒక రకమైన మురికి పదార్థం పేరే ఈ యూరిక్ యాసిడ్. మన శరీరంలో ఉండే ప్యూరిన్ అనే ఒక రసాయనం విచ్ఛిన్నం అయినప్పుడు ఈ యూరిక్ యాసిడ్ శరీరంలో ఉత్పత్తి అవుతుంది. అలా ఉత్పత్తి అయిన యూరిక్ యాసిడ్ రక్తంలో అధికం అవడం వల్ల కీళ్లలో స్ఫటికాల రూపంలో పేరుకు పోతుంది. ఇది కీళ్ల నొప్పి, వాపు, మంట వంటి సమస్యలకు దారితీస్తుంది. ఇలాంటి సమస్యలతో బాధపడే వాళ ప్యూరిన్ అధిక మొత్తంలో ఉండే ఆహారానికి దూరంగా ఉండటంతో పాటుగా యూరిక్ యాసిడ్‌ను నియంత్రించే ఆహారాన్ని తీసుకోవాల్సి ఉంటుంది అని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. అందు కోసం కొన్ని రకాల ఆకులు బాగా ఉపయోగపడతాయి. అవి ఏంటి అనేది ఇప్పుడు చూద్దాం.

**కొత్తిమీర ఆకులు** : శరీరంలో యూరిక్ యాసిడ్ ఉత్పత్తి కాకుండా నియంత్రించడంలో కొత్తిమీర ఆకులు ఎంతో సహాయపడతాయి. కొత్తిమీర ఆకులను మిక్సీలో గ్రైండింగ్ చేసుకుని నీటిలో కలిపి తాగితే ప్రయోజనం ఉంటుంది.

**కరివేపాకు** : కూరల్లో వేసుకునే కరివేపాకును చాలా మంది చాలా లైట్ తీసుకుంటూ ఉంటారు. కానీ ఆరోగ్యానికి అది ఎంతో మేలు చేస్తుంది అనే విషయం అందరికీ తెలియదు. రక్తంలో యూరిక్ యాసిడ్ మొత్తాన్ని తగ్గించడంలో కరివేపాకు కీలక పాత్ర పోషిస్తుంది. కరివేపాకు శరీరంలోని మలినాలను తొలగిస్తుంది. కరివేపాకు రసం తాగినా లేదా నీళ్లో మిశ్రమంలా చేసి తాగినా అది పనిచేస్తుంది.

**తమలపాకులు** : యూరిక్ యాసిడ్ నియంత్రించడంలో తమలపాకులది కూడా ముఖ్యమైన పాత్రే అనే



విషయం మర్చిపోవద్దు. తమలపాకుల రసం మనిషి రక్తంలోని యూరిక్ యాసిడ్ స్ఫటికాలను బయటకు పంపిస్తుంది. ఈ తమలపాకులను అలాగే నమిలి కూడా మింగవచ్చు.

**మెంతి ఆకులు** : మెంతి ఆకులను అలాగే నమలి తింటే శరీరంలో యూరిక్ యాసిడ్ నియంత్రణలో ఉంటుంది. మెంతి కూర ఆకులతో కూరగాయల తరహాలో కర్రీ చేసుకుని తినొచ్చు. లేదంటే, డిటాక్స్ వాటర్ లేదా డ్రింక్స్ రూపంలో తీసుకోవచ్చు.

**తులసి ఆకులు** : తులసి ఆకుల గొప్పదనం గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. అందుకే ఆయుర్వేదంలో తులసి ఆకులు గురించి ఎంతో గొప్పగా ప్రస్తావించారు. తులసి ఆకులు నమిలే అలవాటు ఉన్న వారికి యూరిక్ యాసిడ్ సమస్య అసలు ఉండనే ఉండదట. అంతే కాదు తులసి ఆకులను తినడం వల్ల అధిక బరువు తగ్గడంతో పాటు మెదడు కూడా ఎంతో చురుకుగా పనిచేస్తుంది.

# చింతయేల దండగ .. వేప ఉందిగా అండగా



చర్మ సమస్యల నివారణ కోసం వేప: వర్షాకాలంలో సాధారణంగా వచ్చే చర్మ సమస్యలు దురద, దద్దుర్లు, మొటిమలు. వేప ఆకులు ఈ సమస్యల నుండి మీకు చాలా వరకు ఉపశమనం కలిగిస్తాయి. ఇందుకోసం 12 నుంచి 15 ఆకులను ఒక లీటరు నీటిలో కలిపి అరగంట పాటు మరిగించి సాధారణ నీటిలో కలుపుకుని స్నానం చేస్తే చర్మానికి సంబంధించిన అన్ని రకాల ఇన్ఫెక్షన్లను తొలగిపోతాయి.

**మధుమేహం నివారణిగా వేప ఆకు**: వేపలో ఫ్లేవనాయిడ్స్, టెర్పెనాయిడ్స్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తాయి. వేపలో రక్తాన్ని శుద్ధి చేసే గుణాలు ఉన్నాయి. వీటి ఆకులను క్రమం తప్పకుండా తీసుకుంటే రక్తాన్ని శుద్ధి చేయడంతోపాటు గోళ్లు, మొటిమలు మొదలైన అన్ని సమస్యలను నివారిస్తుంది.

**ఉదర సమస్యలు దూరం**: వేపలో ఉండే యాంటీ ఫంగల్ లక్షణాలు కారణంగా ఇన్ఫెక్షన్ల నుండి శరీరాన్ని కాపాడుతుంది. వీటిని నిత్యం తీసుకోవడం వల్ల కడుపులో నులిపురుగుల సమస్య ఉండదు. వేప ఆకులు అసిడిటీ, ఆకలి లేకపోవడం వంటి సమస్యలను కూడా దూరం చేస్తాయి. దీని వినియోగం కారణంగా జీర్ణవ్యవస్థను మెరుగుపడుతుంది.

**మొటిమల సమస్యకు చెక్**: శరీరంలో ఏ ప్రదేశంలోనైనా కురుపుల లేదా మొటిమల సమస్య ఉంటే వేప ఆకులతో పాటు దాని బెరడును రుబ్బి ఆ ప్రదేశంలో రాయాలి. కొద్ది రోజుల్లో ఆ సమస్య తొలగిపోతుంది.

**వైరల్ ఫీవర్ నియంత్రణ కోసం వేప ఆకులు**: వేపలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీవైరల్ లక్షణాలు కాలానుగుణ జబ్బులను నివారిస్తుంది. జ్వరం, వైరల్ ఫీవర్ మొదలైన సమస్యలను తొలగించడంలో వేప సహాయ పడుతుంది. యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్‌లో కూడా వేప ఆకులు చాలా ప్రయోజనకరంగా పరిగణించబడతాయి.

**శ్వాసకోశ సమస్యలు నుంచి ఉపశమనం**: వేపలోని యాంటీ బాక్టీరియల్, యాంటీవైరల్, యాంటీమైక్రోబయల్ లక్షణాలు ఉన్నాయి. ఇవి శ్వాస సంబంధిత సమస్యలను దూరం చేయడంలో సహాయపడతాయి. దగ్గు, ఊపిరితిత్తులకు సంబంధించిన ఇతర శ్వాసకోశ సమస్యలను కూడా వేప దూరం చేస్తుంది.

# ప్రతి రోజూ ఉదయాన్నే ఈ నీటిని తాగండి

ఇటీవలి కాలంలో ప్రజలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. వీలైతే వాకింగ్, జిమ్, యోగా చేస్తున్నారు. ఒక వేళ సమయం లేకపోతే తినే ఆహారాలతోనే ఆరోగ్యంగా ఉండేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగానే చాలా మంది ఉదయాన్నే నీళ్లు తాగడం, అల్పాహారంగా మంచి ఫ్రూట్స్ తీసుకోవడం చేస్తుంటారు. దీనికారణంగా వారి ఆరోగ్యం మెరుగుపడుతుంది.

వాస్తవానికి నేటి ఉరుకులు పరుగుల జీవితంలో చాలా మంది ప్రజలు ఇంటి భోజనానికి దూరం అవుతున్నారు. బయటి ఆహారం ఎక్కువగా తీసుకుంటున్నారు. అంటే ప్రాసెస్డ్ ఫుడ్, జంక్ ఫుడ్స్, ఆయిల్ ఫుడ్స్ అధికంగా తింటున్నారు. ఫలితంగా స్థూలకాయం, అధిక బరువు, మధుమేహం వంటి ఇతర సమస్యల బారిన పడుతున్నారు. చెడు జీవనశైలి కారణంగా శరీరంలో వ్యర్థ పదార్థాలు భారీగా పెరుకుపోవడంతో వ్యాధుల నిలయంగా మారుతున్నారు. మరి శరీరంలో ఈ వ్యర్థ పదార్థాలను బయటపంపించే డ్రింక్ గురించి ఇవాళ మనం తెలుసుకుందాం.

ఒక గ్లాస్ గోరువెచ్చని నీటితో రోజును ప్రారంభించాలని ఆయుర్వేదం సూచిస్తుంది. అయితే, ఈ నీళ్లలోనూ వామును కలిపి తాగితే మరింత ప్రయోజనం ఉంటుందని చెబుతున్నారు. క్రమరహిత పీరియడ్స్‌తో ఇబ్బంది పడేవారు వామును మరిగించిన నీటిని ప్రతి రోజూ ఉదయం తాగడం వలన రుతుక్రమం సక్రమంగా జరుగుతుందని చెబుతున్నారు నిపుణులు.

క్రమం తప్పకుండా వామును తిన్నా, వాము నీటిని తాగినా అనేక వ్యాధుల నుంచి బయటపడొచ్చని చెబుతున్నారు. దీర్ఘకాలిక వ్యాధులకు గురికాకుండా ఉండొచ్చని చెబుతున్నారు నిపుణులు. ఇది జీర్ణ వ్యవస్థ ఆరోగ్యాన్ని కూడా కాపాడుతుంది. గ్యాస్, గుండెల్లో మంట, హార్మోన్ల సమస్యతో బాధపడేవారు కూడా ఈ వాము మరిగించిన నీటిని రోజూ తీసుకుంటే ప్రయోజనం ఉంటుందని చెబుతున్నారు.

అధిక బరువు సమస్యతో బాధపడేవారికి స్థూలకాయాన్ని నివారించడంలో వాము నీరు అద్భుతంగా పని చేస్తుందని చెబుతున్నారు నిపుణులు. ఒత్తిడి, బ్లడ్ షుగర్, కొలెస్ట్రాల్ సహా అనేక వ్యాధులు నియంత్రణలో ఉంటాయని చెబుతున్నారు. శరీరంలో అదనపు కొవ్వును కూడా కరిగిస్తుంది. ఇక జలుబు, జ్వరం సమస్య నుంచి కూడా



ఇది ఉపశమనం కలిగిస్తుంది. నీటిలో ఒక టీస్పూన్ వామును వేసి మరిగించి ఆ నీటిని తాగితే దగ్గు సమస్య కూడా క్రమంగా తగ్గిపోతుంది.

వాములో థైమోల్, కార్వాక్రోల్ వంటి సమ్మేళనాలు ఉంటాయి. ఈ రెండు పదార్థాలు బ్యాక్టీరియా, శిలీంధ్రాలు వంటి సూక్ష్మక్రిములపై పోరాడుతాయి. ఇక ఈ సీజన్‌లో వామును మరిగించిన నీటిని రోజూ ఉదయం తాగడం వలన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. అన్నికంటే ముఖ్యంగా శరీరంలోని మలినాలు, వ్యర్థ పదార్థాలను బయటకు పంపించేస్తుంది ఈ వాము నీరు అని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు.

# తలనొప్పి వస్తే వెంటనే ట్యాబ్లెట్స్ వేసుకుంటున్నారా?

నేటి కాలంలో చాలా మంది ప్రతి సమస్యకు మెడిసిన్స్ వాడుతుంటారు. కొంచె సమస్య వస్తే చాలు వెంటనే మెడిసిన్స్ వేసుకుంటారు. ఈ ట్రెండ్ ఈ మధ్య కాలంలో బాగా పెరిగిపోయింది. చిన్నపాటి సమస్య వచ్చినా మందులు వాడుతున్నారు. ఇలాంటి వాటిలో తలనొప్పి ఒకటని చెప్పొచ్చు. తలనొప్పి విషయంలో ఈ పరిస్థితి అధికంగా ఉంటుంది. చాలా మంది తలనొప్పి రాగానే వెంటనే మందులు వేసుకుంటారు. కొందరైతే నిత్యం తమ వెంటే మెడిసిన్స్ ఉంచుకుంటారు. కాస్త నొప్పి రాగానే వెంటనే ఆ ట్యాబ్లెట్ తీసి వేసుకుంటారు. కానీ తలనొప్పి సమస్య తరచుగా వచ్చి ఔషధం సహాయంతో నియంత్రణ చేసుకుంటే చెడు ప్రభావం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. నిరంతరం మెడిసిన్స్ తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి చాలా నష్టం వాటిల్లుతుంది. ఇది శరీరంలో యాంటీబయాటిక్ రెసిస్టెన్స్ నుండి కిడ్నీ వరకు సమస్యలను కలిగిస్తుంది. నిరంతరం మందులు వాడడం వల్ల తలలో ఏదైనా తీవ్రమైన సమస్య ఉంటే కూడా సకాలంలో గుర్తించడం సాధ్యం అవదు.

ఆరోగ్య నిపుణుల ప్రకారం తలనొప్పికి 100 కంటే ఎక్కువ కారణాలు ఉన్నాయని చెబుతారు. మెదడులో అనేక రకాల తీవ్రమైన వ్యాధుల కారణంగా కూడా ఈ సమస్య వస్తుంది. ఎవరికైనా తలనొప్పి ఇలాగే కొనసాగితే అది బ్రెయిన్ ట్యూమర్, ఇతర సమస్యల లక్షణం కూడా కావొచ్చు. అలాంటి పరిస్థితిలో ఔషధాలను తీసుకోకుండా ఉండాలి. వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోవాలి.

**అనారోగ్యం తెలియదు**: మందులు అధికంగా వినియోగించడం వలన తలలో ఏ సమస్య ఉందో తెలియదు. మెదడులో ఏదైనా తీవ్రమైన వ్యాధి ఉంటే అది చివరి దశకు చేరుకుంటుంది. ఇది వ్యాధి చికిత్సను కూడా కష్టం చేస్తుంది. అలాంటి పరిస్థితిని నివారించడానికి తలనొప్పి సమస్యను తేలికగా తీసుకోకుండా, సొంతంగా మందులు తీసుకోకుండా ఉండటం చాలా ముఖ్యం.

**మెదడు కణితి కూడా కారణం కావచ్చు** : తలనొప్పి సమస్య బ్రెయిన్ ట్యూమర్ లక్షణంగా కూడా ఉంటుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మెదడు కణితిలో, మెదడు చుట్టూ ఉన్న కణాలు అసాధారణ రీతిలో వ్యాప్తి చెందుతాయి. కణితి మెదడు కణజాలం చుట్టూ కూడా



సంభవిస్తుంది. బ్రెయిన్ ట్యూమర్ పెరుగుతూనే ఉంటే, సకాలంలో చికిత్స చేయకపోతే, అది మరణానికి కూడా దారి తీస్తుంది. అలాంటి పరిస్థితిలో నిర్లక్ష్యం చేయవద్దు. మీకు తరచూ తలనొప్పి వస్తూంటే, వైద్యుడిని సంప్రదించాలి. వైద్యులు పరీక్షలు చేసి, అవసరమైన చికిత్స అందిస్తారు.

# రథయాత్ర కోసం ప్రత్యేక రైళ్లు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): పూరిలో రథయాత్ర - 2024 (కార్ ఫెస్టివల్) సమయంలో ప్రయాణీకులకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించడానికి, ఈస్ట్ కోస్ట్ రైల్వే గుండిచా యాత్ర, బహుద యాత్ర మరియు సునాబేషాపై అన్‌రిజర్వ్డ్ ప్యాసింజర్ ప్రత్యేక రైళ్లను నడపాలని నిర్ణయించింది.

1. 08345 గుణుపూర్-పూరి స్పెషల్ హరిపూర్‌గ్రామ్, అర్గుల్ మీదుగా 06.07.2024, 14.07.2024 మరియు 16.07.2024 తేదీలలో 23.00 గంటలకు గుణుపూర్ నుండి బయలుదేరుతుంది, ఇది మరుసటి రోజు 04.15 గంటలకు పూరీకి చేరుకుంటుంది.

తిరుగు దిశలో రైలు నెం. 08346 పూరి-గుణుపూర్ 07.07.2024, 15.07.2024 మరియు 17.07.2024 తేదీలలో 21.20 గంటలకు పూరి నుండి బయలుదేరి మరుసటి రోజు 07.30 గంటలకు గుణుపూర్ చేరుకుంటుంది.

స్టాప్‌లు: అన్ని స్టేషన్‌లలో మరియు గుణుపూర్-పూరి మధ్య ప్యాసింజర్ హాల్ట్‌లు.

2. పలాస-పూరి నంబర్ 08331 హరిపూర్‌గ్రామ్, అర్గుల్ మీదుగా పలాస నుండి 07.07.2024, 15.07.2024 మరియు 17.07.2024 న 00.15 గంటలకు బయలుదేరుతుంది, అదే రోజు 05.35 గంటలకు పూరీ చేరుకుంటుంది.

తిరుగు దిశలో రైలు నెం. 08332 పూరి-పలాస స్పెషల్ 08.07.2024, 16.07.2024 మరియు 18.07.2024 తేదీలలో 04.00 గంటలకు పూరి నుండి బయలుదేరి అదే రోజు 10.05 గంటలకు పలాస చేరుకుంటుంది.

స్టాప్‌లు: అన్ని స్టేషన్‌లలో మరియు పలాస-పూరి మధ్య ప్యాసింజర్ హాల్ట్‌లు

3. రైలు నెం. 08347 విశాఖపట్నం-పూరి ప్రత్యేక రైలు హరిపూర్‌గ్రామ్, అర్గుల్ మీదుగా విశాఖపట్నం నుండి 06.07.2024, 14.07.2024 మరియు 16.07.2024 తేదీలలో 14.00 గంటలకు బయలుదేరుతుంది, ఇది అదే రోజు 45 గంటలకు 22 గంటలకు పూరీకి చేరుకుంటుంది.

తిరుగు దిశలో రైలు నెం. 08348 పూరీ-విశాఖపట్నం ప్రత్యేక రైలు 08.07.2024, 16.07.2024 మరియు 18.07.2024 తేదీలలో 01.45 గంటలకు పూరి నుండి బయలుదేరి అదే రోజు 10.30 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది.

స్టాప్‌లు: కొత్తవలస, విజయనగరం, చీపురుపల్లి, సిగడాం, పొందూరు, శ్రీకాకుళం రోడ్, తిలారు, కోటబొమ్మాళి, నౌపడ, పలాస, మందస, సోంపేట, ఇచ్ఛాపురం, బ్రహ్మపూర్, చత్రాపూర్, గంజాం, ఖల్లికోటే, బాలుగావ్, కలుపరఘాట్, నిరాకార్‌పూర్, అన్ని హరిపూర్గ్రామ్ నుండి పూరి స్టేషన్ల మధ్య స్టేషన్లు.

4. రైలు నెం. 08349 జగదల్‌పూర్-పూరి స్పెషల్ హరిపూర్‌గ్రామ్, అర్గుల్ జగదల్‌పూర్ నుండి 06.07.2024, 14.07.2024 మరియు 16.07.2024 న 10.45 గంటలకు బయలుదేరుతుంది, ఇది అర్ధరాత్రి 00.45 గంటలకు పూరీకి చేరుకుంటుంది.

తిరుగు దిశలో రైలు నెం. 08350 పూరీ-జగ్దల్‌పూర్ స్పెషల్ 08.07.2024, 16.07.2024 మరియు 18.07.2024 తేదీలలో పూరి నుండి 00.15 గంటలకు బయలుదేరుతుంది, అదే రోజు 15.10 గంటలకు జగదల్‌పూర్ చేరుకుంటుంది.

స్టాప్‌లు: కోట్‌పర్ రోడ్, జేపూర్, కోరాపుట్, దమంజోడి, లక్ష్మీపూర్ రోడ్, టికిరి, రాయగడ, పార్వతీపురం టౌన్, పార్వతీపురం, బొబ్బిలి, విజయనగరం, చీపురుపల్లి, సిగడాం, పొందూరు, శ్రీకాకుళం రోడ్, తిలారు, కోటబొమ్మాళి, నౌపడ, పలాస, మందస, సోంపే, బ్రహ్మపూర్, చత్రపూర్, గంజాం, ఖల్లికోట్, బాలుగావ్, కలుపరఘాట్, నిరాకర్‌పూర్, ఖైపదర్ రోడ్, అర్గుల్ మరియు హరిపూర్‌గ్రామ్ నుండి పూరీ స్టేషన్‌ల మధ్య ఉన్న అన్ని స్టేషన్‌లు.

## కొత్త చట్టాల అమలుకు సమయం కావాలి : భీమిలి న్యాయవాదులు



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): కొత్త చట్టాల అమలు పరుచుటకు సమయం కావాలని భీమిలి న్యాయవాదులు అన్నారు. భీమిలి కోర్ట్ ఆవరణలో వారు మాట్లాడుతూ ఇదివరలో గల కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్ ను భారతీయ నాగరిక సురక్ష సంహిత( బిఎన్ఎస్ఎస్) గా మార్చి చట్టాలలో అద్భుతమైన మార్పు తీసుకురావడం అభినందనీయం అని వారు అన్నారు. అయితే ఆ చట్టాల పై న్యాయవాదులు అవగహన చేసుకొని అమలు పరుచుటకు సమయం కావాలని వారు కోరారు. కార్యక్రమంలో భీమిలి న్యాయవాదుల సంఘము అధ్యక్ష, కార్యదర్శులు ఎం వి పార్వతీశం, కె ఎస్ ఎం సుధాకర్, కోశాధికారి ముమ్మిడి శెట్టి సునీల్, న్యాయవాదులు పి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణి



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): స్థానిక జీవీఎంసీ నెహ్రు ఉన్నత పాఠశాల లో విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణి కార్యక్రమం జరిగింది. కార్యక్రమం కు ముఖ్య అతిధిగా హాజరైన 3 వ డివిజన్ కార్పొరేటర్ గంటా అప్పలకొండ విద్యార్థులకు ఏకరూప దుస్తులు, స్కూల్ బ్యాగ్ లు, పుస్తకాలు తదితర సామగ్రిని అందజేశారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నదని ఆమె అన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగ పరుచుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమం లోతెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయిణి తిరుమల శ్రీదేవి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్‌ల పెంపు హర్షనీయం - 2 వడివిజన్ కార్పోరేటర్



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పెన్షన్లను పెంచడం హర్షనీయం అని జీవీఎంసీ భీమిలి జోన్ 2 వ డివిజన్ కార్పోరేటర్ గాడు చిన్ని కుమారి లక్ష్మి అన్నారు. 2 వ డివిజన్ తగరపువలస పరిధి సంగివలస అల్లూరి సీతారామరాజు కోలనీలో ఆమె లబ్దిదారులకు పింఛన్ లను పంపిణి చేసారు. ఈ సందర్భం గా లబ్ధిదారులు, కోలనీ వాసులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫ్లెక్సీ కు పాలాభిషేకం చేసారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గా నేడు పింఛన్ ల పంపిణి ఒక పండుగ లాగ జరుగుతున్నదని ఆమె అన్నారు. కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గాడు అప్పలనాయుడు, ఇంచార్జి చోడిపల్లి సాయి జై శంకర్,ఊళ్ల దుర్గారావు,జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యన్ టి ఆర్ భరోసా పింఛన్ తో లబ్ధిదారులు ఆనందం



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే విజయ్ చంద్ర ప్రారంభించారు. 30, 09, 25, 16 వార్డుల్లో ఎమ్మెల్యే పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ పెద్ద పీట వేస్తుందని ఎమ్మెల్యే అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే చంద్రబాబు నాయుడు 3000 పెన్షన్ 4000 పెంచారన్నారు. అలాగే ఏప్రిల్ మే జూన్ నెలలకు సంబంధించి ఏరియర్స్‌గా ఒక్కొక్క నెలకి 1000 చొప్పున 3000 రూపాయలు నెల 4000 రూపాయలు పెన్షన్ కలిపి మొత్తంగా 7000 రూపాయలు అందించడం పేదల పట్ల ఆయనకున్న నిబద్ధత అర్థం అవుతుందన్నారు ఈ పెన్షన్ల పంపిణీ పండగ వాతావరణం లో జరుగుతుందంటే ప్రతి పేదవాని ముఖంలో చిరునవ్వు కనిపిస్తుందని అది తెలుగుదేశం ప్రభుత్వం తోనే సాధ్యమని రుజువైందని అన్నారు ఈ కార్యక్రమంలో జనసేన భాజపా తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కంచర్ల సేవలు ప్రశంసనీయం



ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): ప్రముఖ సంఘ సేవకులు, ఉపకార్ ట్రస్టు అధినేత కంచర్ల అచ్యుతరావు అందించిన సేవలు ప్రశంసనీయమని సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు కొనియాడారు. ఆరిలోవలో కంచర్ల అచ్యుతరావు జన్మదిన వేడుకలను పురస్కరించుకొని పలువురు నిరుపేదలకు సుమారు రూ.6 లక్షల రూపాయల విలువ చేసే సామగ్రిని గంట్ల శ్రీనుబాబు చేతులు మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనుబాబు మాట్లాడుతూ కంచర్ల జన్మదినం సందర్భంగా నిరుపేద కుటుంబానికి చెందిన ధనరాజ్ కు రూ.3 లక్షలు విలువ చేసే ఆటో, ఆరిలోవ ప్రాంతానికి చెందిన కోలాటం భజనమండలికి సౌండ్ సిస్టమ్, అంబేద్కర్ సేవా సంఘం ట్రస్ట్ కు రెండు స్పీకర్లతో కూడిన మైక్ సెట్, నిరుపేదలకు దుప్పట్లు, చీరలు, వందలాది మందికి మిఠాయిలు పంపిణీ చేయడం ఎంతో అభినందించదగ్గ విషయమన్నారు. తన పుట్టిన రోజు సందర్భంగా పలువురు నిరుపేదలకు ఆపన్నహస్తం అందించడం ఎంతో సంతోషించదగ్గ విషయమన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి. సేవా కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున నిరుపేదలు పాల్గొన్నారు. ఉపకార్ ట్రస్టు సభ్యులు సుదీర్ ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా వ్యవహరించారు. అలాగే స్థానిక టీడీపీ, జనసేన నాయకులతో పాటు కళాకారులు భయ్యా శ్రీనివాసు, గెంబలి జగదీష్, నాగరాజు పట్నాయక్, బి.ఈశ్వరరావుతో పాటు పలువురు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 64 లక్షల మందికి పైగా పెన్షన్ల ల పంపిణీ



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ టిడిపి జిల్లా పార్టీ కార్యాలయం లో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్ మీడియా సమావేశం లో మాట్లాడుతూ తెలుగు ప్రజలకు నిన్న రాష్ట్ర వ్యాప్తం గా 64 లక్షలు పై చిలుక మందికి పెన్షన్ పండుగ వాతావరణం లో పంపిణీ జరిగింది దేశం మొత్తం ఈ సంబరం చూసింది సమర్థ త ఉన్న నాయకుడు చేస్తే ఎలా ఉంటుందో చంద్రబాబు చూపించారు గత ముఖ్య మంత్రి జగన్ రెడ్డి వోల్నైటర్ల పేరుతో మూడు నేలలు ఇబ్బంది పెట్టారు బ్యాంక్ లో డబ్బు జమ చేసి పెన్షన్ దారులును ఇబ్బంది పెట్టారు సచివాలయం సిబ్బందితో పంపిణీ చేసి వాలెంటర్ అవసరం లేదుని చూపించారు చంద్ర బాబు లక్ష 26 వేల 400 మంది సచివాలయంలో పని చేస్తున్నారు వారి అందరితో రాష్ట్రం అంతట పంపిణీ చేశారు కూటమి నాయకులు సచివాలయం సిబ్బందితో కలిసి అధినేత నుండి పార్టీ కార్యకర్త వరకు పెన్షన్ పంపిణీ చేశారు ఏప్రిల్ నుండి ఇస్తా అన్న 1000 పెంపును కలిపి జూలై 4000 తో ఇవ్వటం జరిగింది పెన్షన్ ను 4వేల 400 కోట్లు పంపిణీ చేశారు ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వ పెన్షన్ వారికి 1 నాడే జీతం జమ కావటంతో ఉద్యోగులు సంబర పడ్డారు 9,900 కోట్లు రు ను జీతం, పెన్షన్,సామాజిక పెన్షన్ పంపిణీ జరిగింది సత్తా ఉన్న నాయకుడు గా చంద్రబాబు నిరూపించు కున్నారు అందుకు రాష్ట్ర ప్రజల తరుపున ధన్యవాదాలు 95.8% పెన్షన్ పంపిణీ నిన్న ఒక్క రోజులోనే విశాఖ జిల్లా పంపిణీ జరిగింది ఓటమితో జగన్ కాన రావటం లేదు రాష్ట్రం ను గాడి పెట్టేందుకు చంద్ర బాబు రోజుకు 3,4 శాఖ లుతో సమీక్ష నిర్వహిస్తున్నారు స్కిల్ డెవలప్మెంట్ తో వాలంటీర్లకు మంచి అవకాశం కల్పిస్తారని అన్నారు.

## హోంమంత్రి అనితను సత్కారం

భీమిలి ఎమ్మెల్యే గంటాకు ప్రత్యేక అభినందనలు





విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర హోం శాఖ మంత్రి, పాయకరావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే వంగలపూడి అనితను సింహాచలం దేవస్థానం ధర్మకర్త మండలి మాజీ సభ్యులు,విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయం సలహా మండలి సభ్యులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మంగళవారం మర్యాద పూర్వకము గా కలిసారు. ఈ సందర్భం గా మంత్రి కి పుష్పగుచ్ఛన్ని అందజేసి ప్రత్యేక అభినందనలు తెలిపి, ఘనంగా సత్కరించి సింహాద్రినాధుని చిత్ర పటాన్ని అందజేశారు. అనంతరం శ్రీను బాబు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయడం తోనే ఈ ఎన్నికలలో ప్రజల నుంచి మంత్రి అనిత కు తగినంత గుర్తింపు, ఆదరణ లభించిందన్నారు. నియోజక వర్గంలోని పెండింగ్ సమస్యల పరిష్కారంతోపాటు ప్రజా సమస్యలు, మహిళల రక్షణ, శాంతి భద్రతల విషయంపై ప్రత్యేక దృష్టి సారించి, పేద ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని ఆయన కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా ఉన్నారని, ప్రజల ఆకాంక్షలు మేరకు పని చేయాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. అనంతరం మాజీ మంత్రి, భీమిలి నియోజక వర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును కూడా తన నివాసంలో గంట్ల శ్రీను బాబు మర్యాదపూర్వ కలిసి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## దివ్యాంగ విద్యార్థులకు ల్యాప్ ట్యాప్ల పంపిణీ



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జిల్లాలోని వివిధ కళాశాలల్లో ఐటిఐ, డిగ్రీ, పీజీ చదువుతున్న పలువురు విద్యార్థులకు విభిన్న ప్రతిభావంతులు శాఖ ఆధ్వర్యంలో ల్యాప్ టాప్ లను పంపిణీ చేశారు. జిల్లా ఇన్చార్జి కలెక్టర్ కె. మయూర్ అశోక్ తన చాంబర్లో విద్యార్థులకు సంబంధిత ల్యాప్ ట్యాప్ లను అందజేశారు. విభిన్న ప్రతిభావంతులు శాఖ ఏడీ మాధవి, ఆ శాఖ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మోటార్‌సైకిల్‌పై దివ్యాంగుడితో మంత్రి నిమ్మల రామానాయుడు



పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో మంత్రి నిమ్మల రామానాయుడు ఓ దివ్యాంగుడిని కూర్చోబెట్టుకొని కొద్దిదూరం మోటార్‌సైకిల్ నడిపారు. ఈ క్రమంలో దివ్యాంగుడి సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వంలో విద్యుత్ వినియోగం 300 యూనిట్లు దాటడంతో తనకు, తన తల్లికి పింఛను నిలిపివేశారని దివ్యాంగుడు వాపోయాడు. దివ్యాంగుడి సమస్యను పరిష్కరించి మళ్లీ పింఛను అందే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి నిమ్మల అతడికి హామీ ఇచ్చారు.

## ఎన్టీపీసీలో ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం



పరవాడ, (విశాఖ సమాచారమ్): ఎన్ టి పి సి సింహాద్రిలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిజిఎం సంజయ్ కుమార్ సిన్హా, హెచ్ ఓ హెచ్ ఆర్ భక్త బత్సల పాత్ర, సీఎంఓ డాక్టర్ కె విజయ మరియు జీవన్ రేఖ ఆసుపత్రి వైద్యులు హాజరయ్యారు.

డా.బిదన్ చంద్ర రాయ్‌కి పూలమాలలు వేసి సన్మానించడంతో కార్యక్రమం ప్రారంభమైంది.

రోగుల సంరక్షణ మరియు మొత్తం ఆరోగ్య సంరక్షణ డెలివరీలో వైద్యులు పోషించే కీలక పాత్రను హైలైట్ చేసే స్ఫూర్తిదాయకమైన ప్రసంగాల శ్రేణి దీని తర్వాత జరిగింది.

రోగుల శ్రేయస్సును నిర్ధారించడంలో వారి కృషి మరియు అంకితభావాన్ని గుర్తిస్తూ వైద్యులు ప్రత్యేక ప్రశంసల టోకెన్‌లతో చికిత్స పొందారు.

# పంచాయతీ నిధులు దుర్వినియోగం

పరవాడ, (విశాఖ సమాచారమ్): పరవాడ మండలం వెన్నెల పాలెం గ్రామ పంచాయితీ నిధులు దుర్వినియోగంపై ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండారు సోమునాయుడు తెలిపారు. గ్రామంలో గల బండారు అప్పల నాయుడు ఏసీ కళ్యాణ మండపం ద్వారా ఆదాయం లక్షలాది రూపాయలు దారి మళ్ళినట్లు అలాగే నాశిరకం ఎలక్ట్రికల్ సామాన్లు బ్లీచింగ్ పౌడర్ వాడుతూ లక్షల రూపాయలు బిల్లులు మరియు డ్రైనేజీ మెయింటెన్సు సరిగా చేయకుండా చేసినట్లు బిల్లులు పెట్టి నిధులు దారి మళ్లినట్లు ఇంకా అనేక అవకతవకలు జరిగినట్లు కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేసి దీనిపై సమగ్ర విచారణ జరపాలని కోరినట్లు తెలిపారు .

# ప్రజారోగ్యం కుటుంబ ఆర్థిక వ్యవస్థ పై ప్రభావం




**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ప్రజా ఆరోగ్యం కుటుంబ ఆర్థికవ్యవస్థపై ప్రభావం చూపుతుందని జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ తెలిపారు. మంగళవారం కలెక్టరు కార్యాలయం నుండి రెవిన్యూ, ప్రజారోగ్యం, పారిశుధ్యం, మంచినీరు సరఫరా,మహిళాశిశుసంక్షేమం తదితర అంశాలపై మండల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షాసమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టరు అంశాలవారీగా సమీక్షనిర్వహించారు. రెవిన్యూ శాఖకు సంబంధించి మ్యుటేషన్లను రెండురోజులలో పూర్తిచేయాలని తెలిపారు. జిల్లాలో పారిశ్రామిక వాడ ఏర్పాటుకు సంబంధించి భూసేకరణ ప్రక్రియను త్వరగా పూర్తిచేయాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజలు ఒకే సమస్యను తరచూ అందిస్తున్నారని, ప్రతి సమస్యకు పరిష్కారం చూపాలని, కారణం లేకుండా సమస్యపై అలసత్వం వహించినట్లైతే అందుకు భాద్యులైన అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజారోగ్యానికి సంబంధించి విద్యా, వైద్య ఆరోగ్య శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, తాగునీరు పారిశుధ్య శాఖ, పట్టణ అభివృద్ధి, పంచాయతీ, గ్రామీణ అభివృద్ధి శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రజలు అనారోగ్యం పాలైతే వారు ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా, వారి జీవనప్రమాణాలు కూడా దెబ్బతింటాయని తెలిపారు. ప్రస్తుతం చేపడుతున్న చర్యలతో నగరంలో దోమలు తగ్గడం గమనించడమైనదని, ఇదే స్ఫూర్తిని సంవత్సరం పాటు కొనసాగిస్తే మార్పు కనబడుతుందని తెలిపారు. కాలువలు, బహిరంగ ప్రదేశాలలో చెత్తవేయకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలకు పరిశుద్ధమైన నీరు అందించాలని, నిబంధనలమేరకు తనిఖీలు, నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించాలన్నారు. శానిటేషను ప్రక్రియ సక్రమంగా జరగాలని కాలువలలో పూడికతీతపనులు, లార్వావృద్ధి చెందకుండా చర్యలు తీసుకోవాలని, స్ప్రేయింగు, ఫాగింగు షెడ్యూలు ప్రకారం చేయాలని, దోమల జీవిత చక్రం పూర్తికాకుండా ఇటువంటి చర్యలు తీసుకోవడం వలన దోమలను నివారించవచ్చునని తెలిపారు. అన్ని తాగునీటి పథకాలపై దృష్టి సారించాలని, సమయానుసారంగా క్లోరినేషన్ చేయడం, తాగు నీటి పరీక్షలు నిర్వహించాలని ఆయన ఆదేశించారు. బావులు, బోరు బావులు, కొళాయి లను తక్షణం తనిఖీ చేయాలని ఆయన ఆదేశించారు. తాగు నీరు మురికి నీరు కలుషితం కావడం వలన అతిసార ప్రభలుటకు ఎక్కువ అవకాశాలు ఉంటాయని, వాటిని పర్యవేక్షణ చేయాలని ఆయన స్పష్టం చేశారు. ప్రతీ అంగన్వాడీ కేంద్రంలో, పాఠశాలలలో చేతులు శుభ్రతపై చిన్నారులకు శిక్షణ ఇవ్వాలని ఆయన అన్నారు. తల్లిదండ్రులు సమావేశం నిర్వహించాలని అందులో చేతులు శుభ్రత, వ్యక్తిగత పారిశుధ్యంపై విధిగా చర్చించాలని ఆయన చెప్పారు.

నరేగా పనులకు సంబంధించి లక్ష్యాలను పూర్తిచేయాలని తెలిపారు. సాగునీటి పారుదల కాలువలలో తుప్పలు పెరిగిపోయి నీటి పారుదలకు ఆటంకం కలుగుతున్నట్లు రైతులనుండి పలు పిర్యాదులు అందాయని, జిల్లాలో322 కిలోమీటర్లు పొడవైన 166 కాలువలలో పనులు చేపట్టుటకు అనుమతులు మంజూరుచేయడం జరిగిందని వెంటనే పనులు చేపట్టి పూర్తిచేయాలని జిల్లా కలెక్టరు తెలిపారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోబిక, ఇన్ ఛార్జ్ జిల్లా రెవిన్యూ అధికారి జి కేశవ నాయుడు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వై సత్యం నాయుడు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి ఎం ఎస్ రాణి తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ కోసం అమ్మపేరుతో ఒక మొక్క నాటిన విష్ణు కుమార్ రాజు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పర్యావరణ పరిరక్షణ కోసం ప్రధాని శ్రీ నరేంద్రమోదీ ప్రారంభించిన కార్యక్రమం "అమ్మ పేరుతో ఒక మొక్క (ఏక్ పేడ్ మా కే నామ్) " ఈరోజు ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ.పీ విష్ణుకుమార్ రాజు మొక్క నాటారు ఇందులో భాగంగా ఉత్తర నియోజకవర్గం కన్వీనర్ సురేష్ బాబు , ప్రొఫెసర్ శంకర్రావు గారు అప్పన్న వరప్రసాద్ గారు వీరబాబు ,నాగరాజు, రాకేష్ తదితరులు 10 సెంట్లు బిజెపి టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## కీ. శే. అలజంగి సత్యం 17వ వర్ధంతి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు పితృవర్యులు బలిజీపేట మండలం, చిలకలపల్లి గ్రామానికి విశేష సేవలు అందించిన మాజీ సర్పంచ్ దివంగత అలజంగి సత్యం ఈలోకాన్ని విడిచి నేటికీ 17 వసంతాలు పూర్తి అయిన సందర్భంగా ఈరోజు చిలకలపల్లి గ్రామంలో గల తండ్రి సమాధి వద్ద మాజీ ఎమ్మెల్యే తన కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా నివాళులు అర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఆయనను మనసారా స్మరించుకోవడం పాటు బరువెక్కిన హృదయంతో ఆయనకు నివాళులు అర్పించడం జరిగినది. నాడు ఆ ఆదర్శ మూర్తి చూపిన దారిలో నేడు తన కుమారులు ప్రజా సేవలో పరితరిస్తూ వేలాది మంది ప్రజానీకం గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకోవడం విశేషంగా స్థానిక ప్రజలు చెప్పుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తో పాటు వైస్ ఎంపీపీ వెలిది సాయిరాం, కుటుంబ సభ్యులు జడ్పీటీసీ అలజంగి రవికుమార్, సర్పంచ్ అలజంగి సుందరరావు, ప్రిన్సిపాల్ ఆలజంగి దాసు, మిగతా అన్నలు, కుటుంబ సభ్యులు, మండల ప్రజా ప్రతినిదులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తుంపాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కొణతాల



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** కశింకోట మండలం అచ్చర్ల గ్రామం లో తుంపాలమ్మ అమ్మవారి పండుగ మంగళవారం ఘనంగా జరిగింది. గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అమ్మవారి గుడికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని పూజల సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యే రామకృష్ణకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## తల్లికి వందనంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** భారతీయ జనతా పార్టీ పార్వతిపురం మన్యం జిల్లా నాయకులకు కార్యకర్తలకు రాష్ట్ర వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ ప్రతి బూతు స్థాయిలోనూ తల్లికి వందనం అంటూ ఒక మొక్కను మంగళవారం నాటమని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు పేర్కొన్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మొక్కలు నాటే ప్రక్రియ ఏదైతే శామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ నుండి జయంతి వరకు జరిగే పదిహేను రోజుల కార్యక్రమాల్లో భాగంగా రెండవ తేదీన రాష్ట్రవ్యాప్తంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని మనం తీసుకున్నా ము అన్నారు.దానిని మండల స్థాయిలో వ్యవస్థ మరియు మోర్చా వ్యవస్థ లు విజయవంతం చేయడానికి జిల్లా పార్టీ కార్యాలయం నుండి కూడా మొక్కలు పంపిణీ చేస్తున్నాము ఇంతవరకు తీసుకెళ్లిన వాళ్ళు తీసుకెళ్లి నాటారన్నారు.మిగతావారు కూడా వచ్చి పట్టుకెళ్లొచ్చు ఒకవేళ మీకు అందుబాటులో ఎక్కడ ఉంటే వాటితోటి అయినా కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం చేసారు.

## మత మార్పిళ్లపై అలహాబాద్ హైకోర్టు ఆందోళన



మత మార్పిళ్లకు కారణమవుతున్న మత సమావేశాలను ఆపాలని అలహాబాద్ హైకోర్టు ఆదేశించింది. అలాంటి మత సమావేశాలను అనుమతిస్తే దేశంలో మెజారిటీగా ఉన్న ప్రజలు ఏదో ఒక రోజు మైనారిటీలుగా మిగులుతారని ఆందోళన వ్యక్తం చేసింది. యూపీలోని హమీర్ పూర్ నుంచి ఢిల్లీలోని ఓ మత సమావేశానికి ప్రజలను తీసుకెళ్లి మతం మార్పిస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న కైలాష్ అనే నిందితుడి బెయిల్ పిటిషన్ పై వాదనల సందర్భంగా హైకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది.

పోలీసులు నమోదు చేసిన ఎఫ్ ఐఆర్ ప్రకారం మానసిక వ్యాధితో బాధపడుతున్న రాంఫాల్ అనే యువకుడికి ఢిల్లీలో చికిత్స చేయిస్తానంటూ కైలాష్ అనే వ్యక్తి తీసుకెళ్లాడు. వారంలో తిరిగి తీసుకొస్తానని అతని సోదరుడు రాంకాళీ ప్రజాపతికి హామీ ఇచ్చాడు. కానీ ఎన్ని రోజులు గడిచినా రాంఫాల్ ఇంటికి తిరిగి రాకపోవడంతో రాంకాళీ ప్రజాపతి.. ఈ విషయమై కైలాష్ ను నిలదీశాడు. అతన్నుంచి సంతృప్తికరమైన సమాధానం రాకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

దీంతో రంగంలోకి దిగిన పోలీసులు అతన్ని కిడ్నాప్, యూపీ మత మార్పిళ్ల నిషేధ చట్టం కింద అరెస్టు చేశారు. హమీర్ పూర్ గ్రామం నుంచి కైలాష్ గతంలోనూ చాలా మంది ఢిల్లీలో జరిగే ఓ మత సమావేశానికి తీసుకెళ్లి మత మార్పిడి చేయించినట్లు ఎఫ్ ఐఆర్ లో పేర్కొన్నారు.

తాజాగా ఈ కేసు విచారణ సందర్భంగా యూపీ ప్రభుత్వం తరపున అదనపు అడ్వొకేట్ జనరల్ పీకే గిరి వాదనలు వినిపించారు. సాధారణంగా మత సమావేశాల్లో పెద్ద సంఖ్యలో ప్రజలను క్రైస్తవంలోకి మారుస్తున్నారని ఆరోపించారు. హమీర్ పూర్ గ్రామం నుంచి కైలాష్ చాలా మందిని అలా మత మార్పిళ్ల కోసం తీసుకెళ్లాడని.. అందుకు ప్రతిఫలంగా డబ్బు పొందాడని సాక్షులు ఇచ్చిన వాంగ్మూలాలను ప్రస్తావించారు.

అయితే ఈ ఆరోపణలను కైలాష్ తరపు న్యాయవాది సాకెత్ జైస్వాల్ తోసిపుచ్చారు. రాంఫాల్ ను క్రైస్తవంలోకి ఎవరూ మార్చలేదని చెప్పారు. అతను కేవలం ఓ క్రైస్తవ సమావేశానికి మాత్రమే హాజరయ్యాడని తెలిపారు. సోను అనే పాస్టర్ ఈ తరహా సమావేశాలు నిర్వహిస్తున్నారని.. ఈ కేసులో ఇప్పటికే అతనికి బెయిల్ మంజూరైందని వివరించారు.

వాదనలు ముగియడంతో కైలాష్ కు బెయిల్ ను నిరాకరిస్తూ జస్టిస్ రోహిత్ రంజన్ అగర్వాల్ తీర్పు వెలువరించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 ప్రజలు స్వేచ్ఛగా ఒక మతాన్ని ఆచరించేందుకు, ఆ మతం గురించి ప్రచారం చేసుకొనేందుకు అవకాశం కల్పిస్తోందని చెప్పారు. కానీ ఒక మతం నుంచి మరో మతానికి ప్రజలను మార్చడానికి మాత్రం అవకాశం ఇవ్వలేదని గుర్తు చేశారు. మత మార్పిళ్లను ఇలాగే కొనసాగనిస్తే ఏదో ఒక రోజు దేశంలో మెజారిటీగా ఉన్న ప్రజలు మైనారిటీలుగా మిగిలిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అందువల్ల ఈ తరహా మత సమావేశాలను తక్షణమే ఆపాల్సిన అవసరం ఉందన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ తలుపులమ్మ అమ్మవారి సేవలో పాల్గొన్న దక్షిణ వంశీకృష్ణ శ్రీనివాస్ ,పద్మజ దంపతులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ శ్రీ శ్రీ తలుపులమ్మ అమ్మవారిని జనసేన విశాఖ నగర అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అమ్మవారి ఆలయ సిబ్బంది, అర్చకులు పూర్ణకుంభంతో వంశీకృష్ణ దంపతులకు స్వాగతం పలికారు. అమ్మవారి గర్భాలయం లో అర్చకులు కుంకుమ పూజ నిర్వహించారు. పిమ్మట ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేయగా, ఆలయ అధికారులు ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ తలంపులు తీర్చే తల్లి తలుపులమ్మ తల్లి అని, చిన్న నాటి నుంచి ప్రతి ముఖ్యమైన పనిలో అమ్మవారిని దర్శించుకోవడం ఆనవాయితీ అని అన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎల్సిడిసి ప్రోగ్రాం పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఈ నెల 18 నుండి వచ్చే నెల రెండవ తేదీ వరకు వరుకు జరగనున్న ఎల్సిడిసి ప్రోగ్రాం కు సంబంధించిన బ్యానర్, పోస్టర్లు మరియు పాంప్లెట్స్ ను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ రవి పట్టన్ శెట్టి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో జాయింట్ కలెక్టర్ జాహ్నవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం ఎస్ కె వి బాలాజీ పాల్గొన్నారు.

## దక్షిణ కొరియాలో రోబో 'ఆత్మహత్య'!

జీవితంలో కష్టాలను ఎదుర్కోలేక కొందరు మనుషులు ఆత్మహత్య చేసుకుంటారని తెలుసు.. కానీ మర మనిషి 'ఆత్మహత్య' చేసుకోవడం గురించి మీరెప్పుడైనా విన్నారా? ఇదేం విచిత్రం అని ఆశ్చర్యపోతున్నారా? మీరే కాదు.. యావత్ ప్రపంచమే నివ్వెరపోతోంది. ప్రపంచంలోనే తొలిసారిగా దక్షిణ కొరియాలో ఒక రోబో ఇటీవల 'ఆత్మహత్య' చేసుకుంది.

గుమీ నగరంలోని సిటీ హాల్ ఆఫీసులో ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్న ఒక రోబో ఉద్దేశపూర్వకంగానే రెండు మీటర్ల పొడవున్న మెట్ల మీద నుంచి దూకింది. ఏమాత్రం కదలికలు లేని స్థితిలో దాన్ని గుర్తించారు. తనను తాను అంతం చేసుకొనే ముందు రోబో విచిత్రంగా ప్రవర్తించిందని.. ఒకేచోట అదేపనిగా గుండ్రంగా తిరిగిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. అధిక పనిభారం లేదా యంత్రంలో సాంకేతిక లోపం వల్ల ఇలా జరిగి ఉండొచ్చని నిపుణులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనను దేశంలోనే తొలి రోబో ఆత్మహత్యగా స్థానిక మీడియాతోపాటు నెటిజన్లు అభివర్ణిస్తున్నారు.

అయితే ఈ ఘటనను 'ఆత్మహత్య'గా పేర్కొనడం నమ్మశక్యంగా అనిపించడం లేదు. ఎందుకంటే.. రోబోకు భావోద్వేగాలకు గురయ్యే లేదా తనను తాను అంతం చేసుకొనే సామర్థ్యం ఉండనందున ఇది ఎలా జరిగి ఉండొచ్చన్న ప్రశ్నలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. రోబో కదలికలకు దోహదపడే నేవిగేషన్ లో లోపాలు, సెన్సార్ల వైఫల్యం, ప్రోగ్రామింగ్ లో బగ్ వల్ల రోబో ఇలా విచిత్రంగా ప్రవర్తించి ఉండొచ్చన్న చర్చ నడుస్తోంది.

రోబో సూపర్ వైజర్ గా అందరూ పిలిచే ఆ మర యంత్రం 2023 ఆగస్టు నుంచి సేవలు అందిస్తోంది. ఆదర్శ ఉద్యోగిగా పనిచేస్తూ అందరి ప్రశంసలు పొందుతోంది. సివిల్ సర్వీస్ ఆఫీసర్ పేరిట దానికి ఓ ఐడీ కార్డు కూడా ఉంది. ఉదయం 9 నుంచి సాయంత్రం 6 వరకు రోజువారీ పత్రాల బట్వాడా, స్థానికులు కోరే సమాచారం వెల్లడి, నగర ప్రమోషన్ వంటి కార్యకలాపాలను రోబో చురుకుగా చేసేదని ఓ అధికారి తెలిపారు. సాధారణ రోబోలు ఒకే అంతస్తులో పనిచేసేలా తయారవగా ఈ రోబో మాత్రం సొంతంగా లిఫ్ట్ ఉపయోగించి వివిధ అంతస్తుల మధ్య సొంతంగా తిరిగేలా తయారైంది. ఈ ఘటన నేపథ్యంలో ప్రస్తుతానికి మరో రోబో సేవలను వినియోగించే ఉద్దేశం లేదని గుమీలోని సిటీ కౌన్సిల్ తెలిపింది.

క్యాలిఫోర్నియాకు చెందిన రోబో వెయిటర్ స్టార్టప్ సంస్థ బేర్ రొబోటిక్స్.. ఈ రోబోను తయారు చేసింది. రోబో తనను తాను అంతం చేసుకోవడానికి దారితీసిన పరిస్థితులపై దర్యాప్తు చేస్తున్నట్లు ఆ కంపెనీకి చెందిన ఓ అధికారి చెప్పారు. ముక్కలైన రోబోను సేకరించామని.. ఇందుకు సంబంధించిన సమాచారాన్ని విశ్లేషిస్తామని వివరించారు.

ప్రపంచంలోకెల్లా దక్షిణ కొరియాలోనే అత్యధికంగా రోబోలను వినియోగిస్తున్నారు. ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ రొబోటిక్స్ ప్రకారం దక్షిణ కొరియాలో ప్రతి 10 మంది ఉద్యోగులకు ఒక పారిశ్రామిక రోబో పనిచేస్తోంది.

## జిల్లా ఎస్పీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 22 ఫిర్యాదులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లా పోలీసు కార్యలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన 22 ఫిర్యాదులు వచ్చాయి. వాటిలో ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు మరియు చీటింగ్ తదితర ఫిర్యాదులు అందాయి. ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ కేవీ మురళీకృష్ణ నేరుగా ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి, ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు.

ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ మురళీకృష్ణ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్.బి ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, ఎస్సై సావిత్రి పాల్గొన్నారు.

## చంద్రబాబుకు పాలాభిషేకం చేసిన టిడిపి శ్రేణులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ప్రభుత్వం వృద్ధులకు ఇచ్చే పెన్షన్ కార్యక్రమం పంపిణీ సందర్భంగా మండలంలోని బి ఆర్ టి కాలనీ రామ భద్రపురం కాలనీ లలో తెలుగుదేశం నాయకులు పండగ వాతావరణంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు బుద్ధ సోమేశ్వరరావు ఎం శ్రీనివాసరావు, కే శివ పి జగదీష్ అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# సినిమా



## పుష్ప2 తో...పవన్ పోటీగా వస్తే..?



ఈ ఏడాది టాలీవుడ్ నుంచి పాన్ ఇండియా సినిమాలు ఎక్కువగా రాబోతున్నాయి. రాబోయే ఆరు నెలల్లో అరడజనుకి పైగా పాన్ ఇండియా సినిమాల రిలీజ్ ఉన్నాయి. ప్రతి సినిమా కూడా భారీ అంచనాల మధ్యనే రిలీజ్ కాబోతోంది. అలాగే స్టార్ హీరోల చిత్రాలే చాలా వరకు ఉండటం విశేషం. అయితే అన్నిటికంటే ముఖ్యంగా డిసెంబర్ నెలలో టాలీవుడ్ లో టైట్ ఫైట్ ఉండబోతోందనే మాట వినిపిస్తోంది. ఆ నెలలో నాలుగు పాన్ ఇండియా సినిమాలు మరో రెండు మీడియం రేంజ్ సినిమాలు రిలీజ్ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. వాటిలో మూడు సినిమాల రిలీజ్ డేట్స్ ఫిక్స్ అయ్యాయి. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న మోస్ట్ అవైటెడ్ మూవీ పుష్ప ది రూల్ డిసెంబర్ 6న రిలీజ్ కాబోతోంది. దీంతో పాటు నితిన్ రాబిన్ హుడ్, నాగ చైతన్య పాన్ ఇండియా మూవీ తండేల్ డిసెంబర్ 20న రిలీజ్ అవుతున్నాయి. మరోవైపు డిప్యూటీ సీఎం, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హరిహర వీరమల్లు సినిమా డిసెంబర్ లో రిలీజ్ చేస్తామని నిర్మాత ఏఎం రత్నం ఇప్పటికే స్పష్టం చేశారు. పవన్ కళ్యాణ్ 20-25 రోజుల కాల్ షీట్స్ ఇస్తే షూటింగ్ కంప్లీట్ అయిపోతుందని తెలిపారు. పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ ప్రస్తుతం జరుగుతుందని అన్నారు. అమెజాన్ ప్రైమ్ తో డిజిటల్ రైట్స్ కోసం జరిగిన ఒప్పందంలో అక్టోబర్ చెప్పామని, అయితే డిసెంబర్ వరకు గడువు అడుగుతామని ఏఎం రత్నం చెప్పారు. దీనిని బట్టి హరిహరవీరమల్లు ఆల్ మోస్ట్ డిసెంబర్ లో రావడం ఖాయంగా కనిపిస్తోంది. పుష్ప2కి పోటీగా డిసెంబర్ 6న ఈ సినిమా రిలీజ్ అవుతుందనే ప్రచారం ప్రస్తుతం నడుస్తోంది. అదే సమయంలో రాకపోవచ్చు గాని, ఒక వారం అటు ఇటు అయినా బాక్సాఫీస్ వద్ద ప్రభావం కచ్చితంగా ఉంటుంది. అదే జరిగితే రెండు పెద్ద సినిమాల మధ్య టఫ్ ఫైట్ ఉంటుందని చెప్పొచ్చు. ఇది ఇండస్ట్రీకి అంత శ్రేయస్కరం కాదనే మాట వినిపిస్తోంది. పొలిటికల్ వేడి గురించి అందరికి తెలిసిందే. అలా కూడా అల్లు అర్జున్ సినిమాపై ప్రభావం పడే అవకాశం ఉంది. అలాగే గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ గేమ్ చేంజర్ ని డిసెంబర్ లో రిలీజ్ చేయాలనే ప్లానింగ్ లో ఉన్నారు. అంటే ముగ్గురు మెగా హీరోల సినిమాలు ఒకే నెలలో ప్రేక్షకుల ముందుకి వస్తాయని చెప్పొచ్చు. మెగా ఫ్యాన్స్ కి ఇది సంతోషకరమైన న్యూస్ అనుకున్న పవర్ స్టార్, ఐకాన్ స్టార్ మధ్య పోటీ అంటే కొంత ఇబ్బందికర వాతావరణం తలెత్తుతుందని అంచనా వేస్తున్నారు. మరి పుష్ప2, హరిహర వీరమల్లు మధ్య పోటీ లేకుండా సమస్యని పరిష్కరించుకుంటారా లేదా అనేది చూడాలి.

## 2024 సెకండాఫ్ ఢీ అంటే ఢీ



'కల్కి 2989 ఏడి' బాక్సాఫీస్ వద్ద రికార్డులు బద్ధలు కొడుతోంది. కేవలం నాలుగు రోజుల్లో 500కోట్లు వసూలు చేసిందని కథనాలొచ్చాయి. ఇది పాన్ ఇండియన్ సంచలనంగా మారింది. బాక్సాఫీస్ వద్ద 4రోజుల తర్వాతా దూకుడు ఇలానే కొనసాగుతుందని అంచనా వేస్తున్నారు. ఈ ఫలితం మునుముందు విడుదలకు రానున్న పెద్ద సినిమాలకు ఉత్సాహం నింపింది. 2024లో విడుదలకు రెడీ అవుతున్న భారీ చిత్రాల జాబితాను పరిశీలిస్తే సౌత్ నుంచి వస్తున్న చాలా చిత్రాలు హిందీ పరిశ్రమ నుంచి వస్తున్న భారీ చిత్రాలతో ఢీకొడుతున్నాయి. పోటీబరిలో నువ్వా నేనా? అంటూ ఢీ కొట్టేందుకు రెడీ అవుతున్నాయి. సూర్య కంగువ vs అలియా భట్ జిగ్రా... కమల్ హాసన్ ఇండియన్ 2 vs సర్ఫిరా .. పవన్ కల్యాణ్ OG vs ఎన్టీఆర్ దేవర ఇలా మునుముందు రిలీజ్ కి రెడీ అవుతున్న క్రేజీ చిత్రాల జాబితా ఉత్కంఠను కలిగిస్తోంది. నిన్ననే సూర్య కథానాయకుడిగా శివ దర్శకత్వం వహించిన కంగువ దసరా పండుగ సందర్భంగా అక్టోబర్ 10న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుందని అధికారికంగా మరోసారి ప్రకటించారు. యాధృచ్ఛికంగా ఈ చిత్రం అలియా భట్ నటించిన జిగ్రా విడుదల తేదీకి కేవలం ఒక రోజు ముందు విడుదలవుతోంది. అంటే ఆలియా సినిమాకి ఇది గండి కొట్టే అవకాశం ఉందని అంచనా. వాస్తవానికి ఈ సంవత్సరం ద్వితీయార్థం పెద్ద బ్యానర్ల నుంచి సినిమాలు రిలీజ్ తేదీల విషయంలో సరైన ప్లానింగ్ మిస్సయిందా? అన్న సందేహాలు కలుగుతున్నాయి. కమల్ హాసన్-నటించిన భారతీయుడు 2 (ఇండియన్ 2) చాలా ఆలస్యం తర్వాత జూలై 12న విడుదల కానుంది. రకరకాల వివాదాలు అడ్డంకులతో ఈ సినిమా రిలీజ్ చాలా ఆలస్యమైంది. మరోవైపు రామ్ చరణ్ గేమ్ ఛేంజర్ కోసం దర్శకుడు శంకర్ కమిట్‌మెంట్ల కారణంగా మరికొంత ఆలస్యం అయింది. ఎట్టకేలకు ఇప్పుడు సినిమా రిలీజ్ కివస్తోంది. ఇండియన్ 2 అక్షయ్ కుమార్ సర్ఫిరాతో తలపడనుంది. ఈ చిత్రం కూడా జూలై 12న విడుదల కానుంది. ఈ చిత్రం జాతీయ అవార్డు గెలుచుకున్న తమిళ చిత్రం సూరరై పొట్రు (2020)కి అధికారిక బాలీవుడ్ రీమేక్. సూర్య మాతృక కథానాయకుడు కాగా, సర్ఫిరాతో సూర్య నిర్మాతగా బాలీవుడ్ లో అడుగుపెట్టాడు. ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్‌లుక్‌తో పాటు ట్రైలర్‌కు రెస్పాన్స్ ఓకే అనిపించినా రాంగ్ టైమ్ లో వస్తోందన్న టాక్ వినిపించింది. స్త్రీ 2 వర్సెస్ ఖేల్ ఖేల్ మే .. రిలీజ్ వార్ ఆసక్తికరంగా మారింది. శ్రద్ధా కపూర్ ఈ ఆగస్టు 15న స్త్రీ 2తో సినిమాల్లోకి తిరిగి వస్తుంది. ఇది 2016 సూపర్-హిట్ మూవీ స్త్రీ కి కొనసాగింపు చిత్రం. ముఖ్యంగా దినేష్ విజన్ హారర్-కామెడీ విశ్వం స్పిన్నింగ్‌ను ప్రారంభించింది. చాలా మంది 'స్త్రీ' తారాగణం సీక్వెల్ లోను కనిపిస్తారు. తమన్నా భాటియా కూడా ఎగ్జయిట్ చేసే అతిథి పాత్రలో తిరిగి కనిపిస్తుంది. ఈ చిత్రానికి సంబంధించిన టీజర్ నిజంగా ఇంటర్నెట్ దృష్టిని ఆకర్షించింది. చాలామంది స్త్రీ ప్రపంచాన్ని తిరిగి సందర్శించడానికి స్వాతంత్ర్య దినోత్సవం వరకూ వేచి చూడాల్సిందే. మరోవైపు అక్షయ్ కుమార్ తన చిత్రం 'ఖేల్ ఖేల్ మే' ని ఆగస్టు 15న రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు. తాప్సీ పన్ను, అమీ విర్క్, ఫర్దీన్ ఖాన్ తదితరులు ఇందులో నటించారు. స్వాతంత్ర్య దినోత్సవ సెలవులను బాగా ఉపయోగించుకోవడానికి సెప్టెంబర్ ప్రారంభంలో రావాల్సిన ఈ చిత్రాన్ని ముందుగానే థియేటర్లలోకి తీసుకువస్తున్నారు. జాన్ అబ్రహం -శార్వరి వాఘ్ జంటగా నటించిన 'వేదా' గురించి ప్రత్యేకంగా ప్రస్తావించాలి. ఈ చిత్రం స్త్రీ 2 , ఖేల్ ఖేల్ మేలకు మంచి పోటీని ఇవ్వవచ్చని భావిస్తున్నారు. స్లీపర్ హిట్ ముంజ్యాలో అద్భుత నటనతో ఆకట్టుకున్న శార్వరి క్రేజ్ ఈ సినిమాకి కలిసొస్తుందని అంచనా. దేవర వర్సెస్ OG వార్ గురించి ఆసక్తికర చర్చ సాగుతోంది. ఇటు ఇండస్ట్రీ వర్గాలు సహా అభిమానుల్లో దీనిపై భారీ అంచనాలున్నాయి. ఎన్టీఆర్ నటించిన 'దేవర: పార్ట్ 1'ని మొదట ఏప్రిల్ ప్రారంభంలో విడుదల చేయాలని ప్లాన్ చేసారు. ఆ తర్వాత దసరాకు వాయిదా వేశారు. చివరికి సెప్టెంబర్ 27కి వాయిదా పడింది. ఈ చిత్రం నుండి మొదటి సింగిల్ ఫియర్ సాంగ్ మేలో విడుదలైంది. ప్రేక్షకుల నుండి సానుకూల స్పందనను పొందింది. SS రాజమౌళి RRR స్టార్ ఎన్టీఆర్ నటించిన సినిమా గనుక పాన్ ఇండియాలో ఆసక్తి ఏర్పడింది. అదే క్రమంలో దేవర రెండు భాగాలుగా విడుదలవుతుందని కూడా వెల్లడించగా ఆసక్తి నెలకొంది. ఇందులో తారక్ ద్విపాత్రాభినయం చేస్తున్నారని కూడా కథనాలొస్తున్నాయి. దేవరతో పవన్ కళ్యాణ్ OG పోటీకి దిగనుంది. సుజీత్ దర్శకత్వం వహించిన ఈ సినిమా రిలీజ్ ఆలస్యం కావడానికి ఎన్నికలు కూడా ఒక కారణం. జనసేనాని పవన్ కల్యాణ్ రాజకీయ కట్టుబాట్ల కారణంగా చిత్రీకరణ కొంత కాలం పాటు ఆగిపోయింది. ఇప్పుడు సార్వత్రిక ఎన్నికలు ముగిసాయి గనుక తదుపరి తన సినిమాల రిలీజ్ లపైనా పవన్ దృష్టి సారించారని కథనాలొస్తున్నాయి. ఇప్పుడు OG ప్రచారానికి పవన్ సిద్ధమవుతున్నారని తెలిసింది. ఈ సెప్టెంబర్ 27న ఓజీని విడుదల చేయనున్నారని తెలుస్తోంది. ఈ చిత్రం ఇప్పుడు మరోసారి ఆలస్యం అవుతుందని రూమర్స్ వస్తున్నా కానీ దానిపై అధికారిక ధృవీకరణ రాలేదు. దేవర వర్సెస్ ఓజీ వార్ షురూ అయినట్టేనని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఇదే డేట్ కి దుల్కర్ సల్మాన్ 'లక్కీ భాస్కర్' విడుదలవుతుందని సమాచారం. సెప్టెంబర్ 27న విడుదల కానున్న ఈ చిత్రం పవన్, ఎన్టీఆర్ సినిమాల బాక్సాఫీస్ కలెక్షన్లను షేర్ చేసుకునే వీలుంది. దుల్కర్ ఇటీవల ప్రభాస్ 'కల్కి 2898 AD'లో అతిథి పాత్రతో అభిమానులను ఆశ్చర్యపరిచాడు. పుష్ప 2: ది రూల్ X ఛవా పుష్ప 2: ది రూల్‌ని ఆకస్మికంగా వాయిదా వేయడం ఇతరుల్లో కలతకు కారణమైంది. ఈ చిత్రం స్వాతంత్ర్య దినోత్సవం రోజున విడుదల చేయనున్నారని కథనాలొచ్చాయి. కానీ పుష్ప 2 ఇప్పుడు డిసెంబర్ 6న విడుదల కానుంది. అల్లు అర్జున్ టైటిల్ పాత్రను పోషించగా, భన్వర్ లాల్ షెకావత్ అనే అటవీశాఖ అధికారిగా ఫహద్ ఈ చిత్రంలో కనిపిస్తాడు. రష్మిక మందన్న కూడా శ్రీవల్లి పాత్రలో తిరిగి కనిపిస్తుంది. ఈ ఏడాది ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సీక్వెల్ గా పుష్ప 2 పై బజ్ ఉంది. అలాగే విక్కీ కౌశల్ నటించిన ఛవా కూడా డిసెంబర్ 6న విడుదల కానుంది. ఛత్రపతి శివాజీ మహారాజ్ కుమారుడు ఛత్రపతి శంభాజీ మహారాజ్ పాత్రలో విక్కీ కౌశల్ నటిస్తున్నారు. లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంలో రష్మిక మందన్న, అక్షయ్ ఖన్నా తదితరులు నటించారు. సినిమా తాజా ప్రోగ్రెస్‌పై వివరాలు వెల్లడి కావాల్సి ఉంది. వరుసగా ఇన్ని భారీ సినిమాలు విడుదలవుతున్నాయి గనుక కల్కి రికార్డులను బద్ధలు కొట్టేది ఏది? అన్నది ఆసక్తిగా మారింది.

## ఒకే రోజు.. విశ్వక్ తో పాటు ఆ ఇద్దరు!



టాలీవుడ్ లో సినిమాల సందడి మళ్ళీ షురూ అవుతోంది. ఎలక్షన్ మూడ్ నుంచి పబ్లిక్ బయటకొచ్చి ఎంటర్టైన్మెంట్ పై ఫోకస్ చేస్తున్నారు. అదే సమయంలో మొదటి ఆరు నెలల కాలం చాలా స్తబ్దుగా నడిచింది. జూన్ నుంచి సినిమాల రిలీజ్ లు పెరిగాయి. కల్కి 2898ఏడీ మూవీ థియేటర్స్ లోకి వచ్చి సక్సెస్ ఫుల్ గా సాగుతోంది. మరికొన్ని సినిమాలు రిలీజ్ కి రెడీ అవుతున్నాయి. రాబోయే ఆరు నెలల్లో టాలీవుడ్ నుంచి 6 పాన్ ఇండియా సినిమాలు ప్రేక్షకుల ముందుకి రాను న్నాయి. అదే సమయంలో చాలా సినిమాలు ప్రారంభం కాబోతున్నాయి. మీడియం రేంజ్ మూవీస్ నుంచి భారీ బడ్జెట్ చిత్రాల వరకు సెట్స్ పైకి వెళ్ళడానికి రెడీ అవు తున్నాయి. కొన్ని ప్రారంభోత్సవం జరుపుకొని షూటింగ్ కి వెళ్తున్నాయి. మరికొన్ని సినిమాలు ఇప్పటికే లాంచ్ అయ్యి షూటింగ్ స్టార్ట్ చేసుకుంటున్నాయి. ఇదిలా ఉం టే జులై 3వ తేదీన టాలీవుడ్ లో ఏకంగా మూడు సినిమాలు ప్రారంభం కాబోతు న్నాయి. విక్టరీ వెంకటేష్, అనిల్ రావిపూడి కాంబినేషన్ లో దిల్ రాజు నిర్మించబో యే మూవీ ఓపెనింగ్ జూన్ 3న జరగబోతోంది. ఈ సినిమాకి సంబందించిన క్యా స్టింగ్ అండ్ క్రూ ని ఇప్పటికే ఫైనల్ చేసినట్లు తెలుస్తోంది. అనిల్, వెంకీ కాంబి నేషన్‌లో ఎఫ్2, ఎఫ్3 సినిమాలు వచ్చి హిట్ అయ్యాయి. ఇప్పుడు హ్యాట్రిక్ మూవీగా కొత్త సినిమా తెరకెక్కనుంది. ఈ సారి క్రైమ్ కామెడీ జోనర్ లో అనిల్ రావి పూడి కథ చెప్పబోతున్నాడంట. వరుస హిట్స్‌తో జోరు మీద ఉన్న అనిల్ రావిపూడి వెంకటేష్ సినిమా కోసం భారీగా రెమ్యునరేషన్ తీసుకుంటున్నారంట. అలాగే బెల్లం కొండ సాయి శ్రీనివాస్ కౌశిక్ అనే కొత్త దర్శకుడితో సినిమాని స్టార్ట్ చేయబోతున్నా డు. సాహు గారపాటి ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్ తో నిర్మించనున్నారు. జులై 3న ఈ మూవీ ఓపెనింగ్ కూడా జరగనుంది. ప్రస్తుతం సాగర్ కె చంద్ర దర్శకత్వంలో బెల్లంకొండ శ్రీనివాస్ టైసన్ నాయుడు అనే మూవీ చేస్తున్నాడు. ఈ సినిమా షూటింగ్ దశలో ఉంది. ఇక యంగ్ హీరో విశ్వక్ సేన్ హీరోగా రామ్ నారాయణ్ దర్శకత్వంలో ఓ మూవీ ప్రారంభం కాబోతోంది. ఈ చిత్రాన్ని కూడా సాహు గారపాటి నిర్మిస్తున్నారు. జులై 3న ఈ మూవీ ఓపెనింగ్ కూడా జరగబోతోంది. ఇవి కాకుండా మరికొన్ని సినిమాలు కూడా జులై 3న ముహూర్తం నిర్ణయించుకున్న ట్లు టాక్ వినిపిస్తోంది. అలాగే రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కనున్న RC16 మూవీ షూటింగ్ జులైలోనే స్టార్ట్ అయ్యే అవకాశం ఉందంట.

## 'భారతీయుడు' జంట చాన్నాళ్లకు..



విశ్వనటుడు కమల్‌హాసన్ ప్రస్తుతం 'కల్కి 2898 AD' భారీ విజయంతో దూసుకుపోతున్నాడు. అదే సమయంలో శంకర్ షణ్ముగం దర్శకత్వం వహించిన తన తదుపరి చిత్రం భారతీయుడు 2ను చురుకుగా ప్రమోట్ చేస్తున్నాడు. ఈ చిత్రాన్ని జూలై 12న థియేటర్లలో ఘనంగా విడుదల చేయనున్నారు. అయితే భారతీయుడులో కమల్ హాసన్‌తో రొమాన్స్ చేసిన మనీషా కొయిరాలా చాలా సంవత్సరాల తర్వాత ఇటీవల కమల్ హాసన్‌ను కలిశారు. సినిమా లైఫ్..రియల్ లైఫ్‌లో తమ అనుభవాల గురించి వారు ఒకరితో ఒకరు చర్చించారు. మనీషా తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ అరుదైన ఫోటోగ్రాఫ్‌ని షేర్ చేసి తన హీరోతో మళ్లీ కనెక్ట్ అయినందుకు తన ఆనందాన్ని వ్యక్తం చేసింది. నాకు పని చేసే అవకాశం లభించిన తెలివైన స్టార్‌లలో ఒకరు.. పుస్తకాలు.. సినిమాలు... ఇప్పుడు ఫ్యాషన్ అతడి ప్రపంచం!! ఆయన ఒకరి మనసును, ఆత్మను విస్తరించే అద్భుతమైన పుస్తకాలను సిఫారసు చేశాడు.. జీవితంపై అతడి ప్రత్యేకమైన, లోతైన పరిశీలనలు దశాబ్దాల క్రితం నన్ను ఆశ్చర్యపరిచాయి.. అతడి సినిమాటిక్ అవగాహన అసమానమైనది.. నేను అతడితో చాలా గంటలు మాట్లాడగలను లేదా అతడు గంటల తరబడి మాట్లాడటం వినగలను.

కమల్ హాసన్ జీ మీరు చేసే అన్నింటికీ .. మీరు చేసిన అన్ని టికీ ధన్యవాదాలు!! నేను మిమ్మల్ని కలిసిన ప్రతిసారీ మీరు నన్ను ఆశ్చర్యపరచడం మానే యరు!!"అని మనీషా ఎమోషనల్ అయ్యారు. అభిమానులు కామెంట్స్ సెక్షన్‌లో ఈ జోడీ తిరిగి స్క్రీన్‌పై కనిపించాలని ఆత్రుతను వ్యక్తం చేశారు. అయితే వారి కల సమీప భవిష్యత్‌లో నెరవేరుతుందో లేదో చూడాలి. ప్రస్తుతానికి ఈ వైరల్ ఫోటో అందరినీ ఆకర్షిస్తోంది.

## శోభిత నడుము నయగారం



ఆమె నడుము నయగారం.. ఆ వాలు చూపుల్లో దాగి ఉంది గమ్మత్తు..! అందుకే యూత్ ఈ భామ అందానికి ఫిదా అయిపోయారు. నేడు తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా, దేశ వ్యాప్తంగా భారీ ఫాలోయింగ్ ఉన్న స్టార్‌గా ఎదిగింది తెలుగమ్మాయి శోభిత ధూళిపాల. టాలీవుడ్ టు బాలీవుడ్ శోభిత హవా అసాధారణంగా ఉంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. వరుసగా కొన్ని బ్లాక్ బస్టర్ వెబ్ సిరీస్ లలో నటించిన శోభిత, ఇండస్ట్రీ క్రేజీ చిత్రాల్లోను నటించేస్తోంది. మేడ్ ఇన్ హెవెన్, నైట్ మేనేజర్ వంటి విజయవంతమైన వెబ్ షోలలో తన మరపురాని నటనతో అభిమానుల హృదయాల్లో చెరగని ముద్ర వేసింది. విమర్శకుల ప్రశంసలు పొందిన దేవ్ పటేల్ మంకీ మ్యాన్ చిత్రంతో హాలీవుడ్ లోను అడుగుపెట్టింది. వైవిధ్యమైన పాత్రల్లో అద్భుత నటన, ఆహార్యంతో మెప్పిస్తున్న ఈ బ్యూటీ నటిగా ఉన్నత ప్రమాణాన్ని నెలకొల్పిందనడంలో సందేహం లేదు. తదుపరి అడివి శేష్ తో క్రేజీ పాన్ ఇండియా ప్రాజెక్టుల్లో నటిస్తోంది ధూళిపాల. వెండితెరపై ధూళిపాళ మరిన్ని ప్రయోగాలు చేయాలని కూడా అభిమానులు కోరుకుంటున్నారు. ఇటు హిందీ-తెలుగు చిత్రాల్లో నటిస్తూనే హాలీవుడ్ లోను నటనను కొనసాగిస్తుందని ఫ్యాన్స్ భావిస్తున్నారు. శోభిత ట్రైన్డ్ భరతనాట్యం కళాకారిణి. అందుకే అభినయనేత్రిగా హృదయాలను గెలుచుకుంటోంది. ప్రస్తుతం సితార అనే చిత్రంలో నటిస్తోంది.

## శ్రీ జగన్నాథ స్వామి ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే కొణతాల



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, మంగళవారంఈ నెల ఏడవ తారీఖున జరగబోవు శ్రీ జగన్నాథ స్వామి రథోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడానికి కావలసిన ఏర్పాట్లు పరిశీలించడానికి గూడ్స్ రోడ్డు వద్ద గల ఇంద్రజ్యుమ్న హాలును సందర్శించి దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు చేస్తున్నటువంటి ఏర్పాట్లను చూసి భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని, అలాగే సత్వరమే ఉత్సవానికి కావలసినటువంటి ఏర్పాట్లు పూర్తి చేయాలని తగు సూచనలు ఇవ్వడం జరిగినది, అలాగే ఈ సంవత్సరానికి ఈ ఉత్సవం అయిన వెంటనే ఈ ప్రాంతంలో ఒక మంచి కళ్యాణ మండపం నిర్మించి ఈ ప్రాంత వాసులకు మరియు జగన్నాథ స్వామి పండుగకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చేస్తామని తెలియజేశారు, ప్రణాళికాబద్ధంగా ఈ ప్రాంతాన్ని సుందరంగా తీర్చిదిద్దడానికి కావలసిన ఏర్పాట్లు త్వరలోనే చేపడతామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఈ దేవస్థానం కార్యనిర్వహణాధికారి మరియు అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆసుపత్రికి వెళ్లి పెన్షన్ అందజేత



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఎం పీ. సీఎం రమేష్ ఆదేశాలతో జీవీఎంసీ 80వ వార్డు పాత 23వ వార్డులో ఉన్న పెన్షన్ లబ్ధిదారి కాండ్రేగుల జయలక్ష్మి అనారోగ్య కారణంతో ఎన్టీఆర్ వంద పడకల వైద్యాలయంలో శస్త్ర చికిత్స చేసుకున్న కారణంగా ఆమె వద్దకే నేరుగా వెళ్లి 7000 రూపాయల పెన్షన్ 80వ వార్డు అధ్యక్షులు బొడ్డేడ జోగినాయుడు, మున్సిపల్ 23వ వార్డు అధ్యక్షులు బొడ్డేడ మురళి సచివాలయం సిబ్బందితో వెళ్లి అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కాండ్రేగుల బుజ్జి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గంటా ను అభినందించిన తిలక్



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలిచిన మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావును సోమవారం ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ దక్షిణ భారత విభాగం కో ఆర్డినేటర్, సీనియర్ పాత్రికేయులు ఎం వి ఎస్ జి తిలక్ అభినందించారు. ఎంవిపి కాలనీలో గంటా స్వగృహంలో తిలక్ తో పాటు పలువురు నాయకులు కలిసి శాలువా కప్పి పుష్ప గుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా తిలక్ తో మాట్లాడుతూ... ఓటమి ఎరుగని నేతగా గంటా గుర్తింపు పొందారని కొనియాడారు.ఆయన అనుభవం, ప్రజలకు సేవ చేయాలని తపన ఆయనను ఉన్నత శిఖరాలకు చేర్చిందని అన్నారు. భీమిలి నియోజవర్గానికి ఆయన సేవలు ఎంతో ఉపయోగపడతాయని, భీమిలిని అభివృద్ధి పథంలో నడిపించే సత్తా ఆయనకు ఉందని తిలక్ అన్నారు.

## జర్నలిస్టులకు టోల్ మినహాయింపు ఇవ్వాలి
### ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు



**న్యూ ఢిల్లీ:** ప్రభుత్వం గుర్తింపు పొందిన జర్నలిస్టులందరికీ టోల్ ఛార్జీ నుంచి మినహాయింపు ఇవ్వాలని కేంద్ర హైవే, రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అభ్యర్థించారు. మంగళవారం ఢిల్లీలోని ఆయన కార్యాలయం లో మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. జర్నలిస్టులకు టోల్ ఫీజు మినహాయింపు అమలు జరిగితే సమాజ శ్రేయస్సు కోసం మరింత నిబద్ధతతో పనిచేసేందుకు ఇది ఎంతగానో సహాయ పడుతుందన్నారు.

## ప్రభుత్వం మలేరియా నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి



**అరకులోయ, (విశాఖ సమాచారమ్):** మలేరియా, టైఫాయిడ్, విష జ్వారాలు,డయేరియా తదితర వ్యాధులు ఆదివాసీ గ్రామంలో అరికట్టి ఆదివాసులకు వైద్య సేవలు గిరిజన సంఘం బృందం అరకువేలి ఏరియా ఆసుపత్రిని సందర్శించి చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి వారికి అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకోవడమైనది.

అనంతరం హాస్పిటల్ వైద్యులతో హాస్పిటల్ సమస్యలపై చర్చించడమైనది ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లోసురేంద్ర మాట్లాడుతూ ప్రభుత్వం తక్షమే ఈ ఏపిడమిక్ సీజన్ లో మలేరియా, టైఫాయిడ్, జ్వారాలపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

గతనెల జూన్ లో అరకు ఏరియా ఆసుపత్రిలో58 మలేరియా కేసులు నమోదయ్యాయి ప్రభుత్వ యంత్రాంగం జోక్యం చేసుకుని మలేరియా నియంత్రణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశరుఅరకు ఏరియా ఆసుపత్రికి రోజుకు 350 నుండి 400 మంది అవుట్ పెసెంట్ వస్తుంటారు 100 వరకు ఇన్ పేషెంట్స్ జైనింగ్ అవుతుంటారని ఈ వర్షాకాలంలో ఆదివాసీ గ్రామంలో వ్యాదులు పెరుగుతున్న దృష్ట్యా వ్యాధులు అరికట్టుటకు పటిష్ఠ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది హాస్పిటల్ లో రోగులకు ప్రభుత్వం చెల్లించే డైట్ బిల్స్ గత ఆరు నెలల నుండి రావడంలేదని తక్షణమే విడుదల చెయ్యాలని డిమాండ్ చేశారు నిధులు విడుదల కాక పోవడంతో రోగులకు ఆహారం అందించే నిర్వకులు ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే రోగుల డైట్ బిల్స్ విడుదల చెయ్యాలని డిమాండ్ చేశారు ఏరియా ఆసుపత్రికి ప్రతి ఏడాది హాస్పిటల్ డేవలప్ మెంట్ ఫండ్ ప్రభుత్వం విడుదల సేస్తుంది ఈ నిధులతోనే హాస్పిటల్ లోని డ్రగ్స్ తదితర ఖర్చులు కొనుగోలు చేస్తుంటారు ఈ నిధులు గత ఏడాది నుండి విడుదల చెయ్యడం లేదు ప్రభుత్వం తక్షణమే HDF నిధులు విడుదల చేసి హాస్పిటల్ అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

ఈకార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పి. బల్దేవ్ గిరిజన సంఘం నాయకులు k.రామరావు, j. భగత్ రాం పాల్గొన్నారు.

## ఘనంగా తెదేపా నేత రమణ బాబు జన్మదిన వేడుకలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జిల్లా బిసి సెల్ ఆధికార ప్రతినిధి విల్లూరి రమణబాబు పుట్టినరోజు వేడుకలు మంగళవారం స్థానిక తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. సందర్భంగా రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు ,పార్టీపట్టణ అధ్యక్షులు డాక్టర్ కేకే వి ఏ నారాయణరావు ముఖ్య అతిథులుగా పాల్గొని కేక్ కట్ చేయించి శాలువా తో సత్కరించి శ్రీ నూకాంబిక అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. జగదీష్ మాట్లాడుతూ రమణ బాబు తెలుగుదేశం పార్టీ పట్ల ఎంతో అంకితభావం తో నిరంతరం పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వ్యక్తులలో ఏకైక వ్యక్తిగా ఉంటారని భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పదవులు ఆయనకు రావాలని భావం వ్యక్తం చేశారు. డాక్టర్ నారాయణరావు మాట్లాడుతూ ఇటీవల జరిగిన కూటమి ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థుల గెలుపు కోసం రమణబాబు శక్తి వంచన లేకుండా కృషి చేశారని నారాయణరావు అన్నారు. ఈ కార్యక్రమంలో కోట్ని రామకృష్ణ కాండ్రేగుల సత్యనారాయణ బుద్ధ కాశి దాడి అప్పారావు మళ్ళ గణేష్ దొడ్డి జగదీష్ పిలా శ్యామ్ చదరం శివ దాడి వేణు సారిపల్లి శ్రీనివాసరావు బుద్ధ లక్ష్మి అప్పారావు మారిశెట్టి శంకర్రావు పెంటకోట వరప్రసాద్ కొణతాల త్రినాధ్ రామ్ జగ్గారావు గుర్రాల వాసు కొణతాల బాల పెంటకోట శివరాం పిళ్ళా తారకేష్ సూరిశెట్టి బాలమ్మ బుద్ధ భువనేశ్వర్ విల్లూరి సత్తిబాబు పెంటకోట త్రినాధ్ బొడ్డేడ నూకరాజు కొణతాల సంజీవరావు వానపల్లి కోటేశ్వరరావు పాలిమేర నాయుడు తనకాల మహాలక్ష్మి నాయుడు మత్తుత్తి మహేష్ పాల్గొన్నారు.

## డిల్లీ లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన ఏపీ ఎంపీలు



**న్యూఢిల్లీ, (విశాఖ సమాచారమ్):** పెంచిన పెంక్షన్ పథకం అమలు తో రాష్ట్రం లో పండగ వాతావరణం నెలకొందన్న ఏపీ ఎంపీలు, వృద్దులు వికలాంగులు ఒంటరి మహిళలు లకు ఆసరాగా ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుంద్దన్నారు. ఈ సందర్భంగా ఏపీ టీడీపీ ఎంపీ లు ఢిల్లీలో ఎంపీ ల నివాసం వద్ద చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.

## శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారికి స్వర్ణ పుష్పములతో-అష్టదళ పద్మారాధన ప్రత్యేక పూజ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో మంగళవారం స్వర్ణ పుష్పార్చన (అష్టదళ పద్మారాధన) 108 స్వర్ణపుష్పాలతో ప్రత్యేక పూజ ఉదయం. 7.00 గం. ల నుండి 8.00 గం..ల వరకు నిర్వహించుట జరిగినది. ఈ పూజలో ఉభయదాతలు 12 పాల్గొన్నారు. ఈ పూజ యొక్క రుసుము రూ. 1116/-. ఈ పూజకు దంపతులను లేక ఇద్దరిని అనుమతించబడును.

**శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారికి లక్షకుంకుమార్చన**

శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో "లక్షకుంకుమార్చన" ప్రత్యేక పూజ తేది: 02-07-2024న మంగళవారం ఉదయం 8.00 గం..ల నుండి ఉదయం 11.00 గం..ల వరకు నిర్వహించుట జరిగినది.

పై పూజలకు ఆసక్తి గల భక్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొత్తరోడ్, అకౌంట్ నెం. 060810011006691, IFSC కోడ్: UBIN 0806081 లో చెల్లించవచ్చును.

Online ద్వారా ట్రాన్స్ ఫర్ చేసినవారు మీ యొక్క ట్రాన్సాక్షన్ వివరములు, పూజ జరిపించవలసిన వారి పేరు, గోత్రనామాలు, పూర్తి చిరునామా, ఫోన్ నెంబరు. ఈ క్రింద వాట్సాప్ నెంబర్లు: 8985515989 మరియు మెయిల్ ID endow-eokanaka@gov.in ద్వారా పంపవచ్చును. లేదా aptemples.ap.gov.in నందు బుక్ చేసుకొనగలరు.

## తాడి గ్రామంలో ఉచిత మంచినీటి ఆర్వో ప్లాంట్



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా పరవాడ మండలం తాడి గ్రామంలో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు జీవీఎంసీ అనకాపల్లి జోనల్ కమిషనర్ వి అయ్యప్ప నాయుడు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈ ఈ పివి ముకుందరావు, ఉచిత మంచినీటి ఆర్వో ప్లాంట్ నీ మంగళవారం ప్రారంభించారు. మాజీ జడ్పిటిసి మాదంశెట్టి నేలబాబు,మాజీ సర్పంచ్ బొడ్డపల్లి అప్పారావు,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి. సత్యనారాయణ, ఫార్మా బల్క్ డ్రగ్స్ అసోసియేషన్ ప్రతినిధులు జే సుబ్బారావు, రామేశ్వరరావు వారి ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి ఉచిత మంచినీరు సరఫరా కార్యక్రమాన్ని ప్రారంభించారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలతో జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని రాంకి ఫౌండేషన్ ద్వారా ఆర్వో ప్లాంట్ సిద్ధం చేసి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గ్రామాన్ని తరలించే వరకు ప్రతి ఇంటికి 20 లీటర్లు ప్రతిరోజు నీటి సరఫరా ఉచితంగా చేయడానికి అధికారుల ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కోమటి సూరిబాబు, పైలా కృష్ణ, సాలాపు రమణ, గండ్రెడ్డి కనకరాజు, గుమ్మాల రాము, టి. శ్రీను, కోమటి అచ్చిబాబు, రామ్ కి ఫౌండేషన్ ప్రతినిధి శ్రీకాంత్, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## చారిత్రత్మాక పట్టణం మచిలీపట్టణం ఎందుకిలా అవుతోంది? ఎన్ ఆర్ ఐ ల ఆవేదన



విద్యార్థులు, అధ్యాపకులకు అసౌకర్యంగా పట్టణానికి దూరంగా మారుమూల నిర్మించిన కృష్ణా విశ్వావిద్యాలయం.



సముద్రానికి చేరువలో మారుమూల నిర్మించిన మెడికల్ కళాశాల

**మచిలీపట్టణం, (ఆర్ఎన్ఐ):** వందలాది సంవత్సరాల చరిత్ర కలిగిన మచిలీపట్టణం నేడు ఒక పెద్దనగరంగా మారాల్సి ఉండగా ఎందుకో ఒక మేజర్ పంచాయతీలా కన్పిస్తోందని ఈ ఊరు వదలి రెండు మూడు దశాబ్దాల తరువాత ఇక్కడకు వచ్చిన ఎన్ ఆర్ ఐ లు, ప్రవాస అంధ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెప్పుకోదగిన పరిశ్రమలు రాకపోవటం, ఇప్పటికే దక్షణ భారత దేశంలోనే ప్రతిష్టాత్మకంగా వున్న హీట్ సెట్టింగ్ ప్లాంట్ నీటి సరఫరా చేయలేకపోవటంతో శాశ్వతంగా మూతబడటం, ప్రతిష్టాత్మకమైన రక్షణ దళాలు రాత్రివేళ చూడగలిగే నైట్ విజన్స్ పరికరాలు తయారుచేసే రక్షణ రంగ సంస్థను స్థానికంగా విస్తరించకపోగా మచిలీపట్టణం, తాలూకా, మండలం, నియోజకవర్గం, డివిజన్ కూడా కాకుండా తరలివెల్లిపోతుంటే అడ్డంచగించక పోవటం నిరాశకలిగించిందని వారు వాపోతున్నారు.చారిత్రాత్మకమైన ఆంధ్రాబ్యాంకు పేరు మాపి మరో బ్యాంకు లా విలీనం అవుతున్నా అబ్యాంకు నే ఆంధ్రాబ్యాంకులో విలీనం చెయ్యాలని అడిగేవారు లేక పేరుమాసిపోతున్నా పట్టించుకోలేని దుస్థితికి ఆవేదన చెందుతున్నారు.

ఏపట్టణమైనా, ప్రాంతం అయినా అభివృద్ధి చెందినట్లు తెలియాలంటే ఆ ప్రాంతం లోపల లేదంటే ప్రధాన రహదారులకు ప్రక్కన కట్టాడాలు చేస్తే అవి కన్పించి నగర అభివృద్ధి తెలియచేయ్యటమేకాక ఆ ప్రాంతాలు కూడా అభివృద్ధి చెంది, భూముల రేట్లు పెరుగుతాయి.అలాగే వివిధ రకాల ఉపాధి లభిస్తుంది.అయితే ఈ పట్టణంలో నిర్మించిన కృష్ణా యూనివర్సిటీ, మెడికల్ కళాశాల లు మాత్రం రహదారి సౌకర్యములు అంతగాలేని మారుమూల సముద్రానికి దగ్గరగా లోతట్టుప్రాంతాల్లో నిర్మించారు. వీటిని ఇలాంటి అనుకూలంగా లేని ప్రాంతాల్లో నిర్మించేందుకు సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్మెంట్ ఎలా అనుమతిచ్చింది. దీని వెనుక జరిగిన తతంగం దర్యాప్తు చెయ్యాలని కూడా వారు కోరుతున్నారు. ఇంకా పట్టణంలో ప్రతివార్డులో లే అవుట్ ప్రకారం పార్కులు, అలాగే తమపెద్దల ద్వారా పట్టణం నలుమూలలా అగ్నిప్రమాదములు జరిగినప్పుడు ఫైర్ ఇంజన్లుకు నిరందించేందుకు, గ్రౌండ్ వాటర్ నిలకడగా ఉండేందుకు షుమారు ఎకరం విస్తీర్ణంలో నీటికోసం పట్టణంలో 20 కి పైగా నుయ్యలు ఉండేవని అవి ఎక్కడ ఉన్నాయో ఏస్థితిలో ఉన్నాయో పురపాలక సంఘం అధికార్లు కనుగొనాల్సి వుంది. ఇవి అప్పట్లో కాలేకాన్ పేట, మినర్వాహాలు, పిన్నమనేని గోల్డ్ హోమ్ సమీపంలోను ఇంకా అనేక చోట్ల భారీ నూతులు ఉండేవని తమపెద్దలు చెప్పేవారన్నారు. అవి ఏమయ్యాయో తేలాల్సివుందన్నారు. ఇంకా బందెలు దొడ్లు కూడా ఉండేవని వాటి సంగతికూడా తెలాల్సిన భాధ్యత నగరపాలక సంఘం మీదే ఉందని వేరే చెప్పాల్సిందేముందన్నారు.

ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన ఎన్ డి ఏ ప్రభుత్వం తరపున మచిలీపట్టణం నియోజక వర్గమునకు ప్రాతినిద్యం వహిస్తున్న మంత్రి విద్యాధికుడు, యువకులు, పట్టణ అభివృద్ధి కోరే నిజాయతీ పరుడు కొల్లు రవీంద్ర పట్టణంలోని పార్కులు, నూతులు, బందెలదొడ్లు తదితర ప్రభుత్వ స్థలాలపై ఆరాతీసి ఒకవేళ అక్రమణలో ఉంటే సుప్రీకోర్టు ఆర్డర్ ప్రకారం పనికానిచ్చి వాటిని ప్రభుత్వానికి స్వాదీనం చెయ్యాలని వారు కోరుతున్నారు.నగర పాలక సంస్థగా మారినా ఐ ఏ ఎస్ అధికారిని కమీషనర్గా నియమించకుండా కాలక్షేపం చేస్తే అక్రమణలు,అడ్డదిద్దంగా ప్రమాదకరంగా మారిన పశువులు (పశువులు పొట్లాడుకుని బండిమీద వెళ్లే వ్యక్తి పై పడితే చనిపోయిన అంబులు గారి బంధువు కర్మ ఆదివారం అయ్యింది ) అరికట్టటం అసాధ్యం అనివారు పేర్కొన్నారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123
Hyderabad (Sai Ganesh) : Cell : 9030841841, Kakinada (K.B. Ramarao): Cell: 9949413661, Parawada (satyanarayana): Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Bheemili (D.V.Chalapathi Rao) : Cell: 9849603258, Office (Raghunath) : 7013785256. Arilova (D.Venkatesh) : 73825 85777. Maddilapalem (G.Raamakrishna) : 99084 24231, Yelamanchili (P.S.N. Murthy) : 83095 38789 Anakapalli (M.Krishna Rao) : 63023 75539
Paderu (P.Ravi Kumar) : 94908 12271 Parvathipuram (S.S.Naidu) : 94900 27519 Chintapalli (Srinivas) : 94923 40861 Chodavaram (BVR Murthy) : 81431 22188

గమనిక : ఇక్కడ ఇవ్వబడిన పేర్లు కలిగిన వారిని మాత్రమే విశాఖ సమాచారమ్ దినపత్రికకు విలేఖరులుగా గుర్తించవలెను. ఇక్కడ పేరు లేకుండా ఎవరైనా విశాఖ సమాచారమ్ ప్రతినిధిగా చెబితే నమ్మవద్దు.